1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
శనివారం | జూన్ 22, 2024 | www.navatelangana.com

గిరిజన చట్టాల అమలులో జాప్యంపై జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడికి వినతి

నవతెలంగాణ-వెంకటాపురం

ఏజన్సీలో గిరిజన చట్టాల అమలులో తీవ్రజాప్యం జరుగుతుందని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్‌నాయక్‌కు శుక్రవారం ఏఎన్ఎస్ ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొరసా నర్సింహామూర్తి వినతిపత్రాన్ని అందజేశారు. ఏజన్సీలో 1/70, పేసా చట్టాలు, అటవిహక్కుల చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోర్టు పని చేయక పోవడం వల్ల వేలాది ఎకరాల భూములు అన్యాక్రాంతమవుతున్నట్లు హుస్సేన్‌నాయక్‌కు తెలిపారు. గిరిజన సలహా మండలిని గత పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయకపోవడం వల్ల షెడ్యూల్డ్ ప్రాంతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటూ సంక్షేమ పథకాల పేరుతో షెడ్యూల్డ్ చట్టాలను ఉల్లంఘిస్తున్నారని తెలిపారు. గిరిజన సలహామండలి ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. పెసా చట్టం ద్వారా గిరిజనులకు సంక్రమించిన స్వయం నిర్ణయ అధికారం ఏజెన్సీలో చెల్లడం లేదన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతంలో రోటేషన్ విధానాన్ని రద్దు చేయాలని హుస్సేన్ దృష్టికి తీసుకెళ్లారు. సింగిల్‌లైన్ అడ్మినిస్ట్రేషన్ అధికారం కలిగిన ఐటీడీఏలను రాజకీయ



జోక్యం లేకుండా బలోపేతం చేయాలన్నారు. అన్ని సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్‌నాయక్ కలెక్టర్ దివాకర్‌ను, ప్రాజెక్ట్ అధికారి చిత్రామిశ్రాను సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

తనువు, మనసు, ఆత్మను ఏకం చేసే సాధనమే యోగా











జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి

నవతెలంగాణ-వరంగల్

తనువు, మనసు, ఆత్మను ఏకం చేసే సాధనమే యోగా అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం వరంగల్ పట్టణంలోని ఓ సిటీ స్టేడియంలో నెహ్రూ యువ కేంద్ర, జిల్లా యువజన క్రీడల, ఆయుష్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవం యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ' అనే అంశంపై ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారని అన్నారు. 'మనస్సు, శరీరం, ఆలోచన, కార్యాచరణల ఐక్యతను యోగా ప్రతిబింబిస్తుందని, యోగా అనేది ఒక సంపూర్ణ జీవన విధానం, అది ఆరోగ్యానికి, మన శ్రేయస్సుకు చాలా అవసరమైనదని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో కలిసి యోగా ఆసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, డీసీఓ సంజీవరెడ్డి, డీపీఆర్ఓ ఎండీ అయూబ్‌అలీ, జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్, డీవైఎస్ఓ సత్యవాణి, జీఎం ఇండస్ట్రీస్ నరసింహమూర్తి, జిల్లా పశు సంవర్ధక అధికారి బాలకృష్ణ, ఎన్వై కే కోఆర్డినేటర్ అన్వేష్, ప్రభుత్వ ఆయుర్వేద మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ అశోక్‌కుమార్, డిసిఎస్ఓ శివప్రసాద్ రెడ్డి, మెప్మా డిసిఎం రేణుక తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అండర్ రైల్వే గేట్ కరీమాబాద్ ప్రాంతంలోని కేవీ పాఠశాలలో విద్యార్థులు యోగా ఆసనాలు చేసి వీక్షకులను అబ్బురపరిచారు. ఈ సందర్భంగా కేవీ పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి మాట్లాడుతూ యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత కలుగుతదన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్‌కుమార్, యోగా టీచర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

యోగాతోనే మనసుకు ప్రశాంతత కలుగుతుందని న్యూ కౌటిల్య, సెయింట్ అమన్ పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ అన్నారు. వరంగల్ జిల్లా అండర్ రైల్వే గేట్, కరీమాబాద్‌లో న్యూ కౌటిల్య, ఆమెన్ పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ సబితా అధ్యక్షతన అంత ర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

కాశిబుగ్గ : కాశిబుగ్గ వివేకానంద కాలనీలోని బాలజ్యోతి హైస్కూల్‌లో శుక్రవారం యోగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పొన్నోజు చక్రపాణి మాట్లాడుతూ జీవన సంబంధిత సమస్యలు పెరుగుతున్న వేళ ప్రపంచ యోగా దినోత్సవం చాలా కీలకంగా మారిందన్నారు. ధ్యానంతో ఏకాగ్రత యోగాతో అపరశక్తి కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పొన్నోజు దేవిక, యోగా టీచర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఎంపీడీవో బి, గోవిందరావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో యోగా ఆసనాలు చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, యోగా భారతదేశపు ప్రాచీన కళ అని ఎన్నో వందల, వేల సంవత్సరాలుగా వస్తుందన్నారు. యోగ అనేది ఒక వ్యాయమ పద్ధతి కాదని, అది మనిషిని తను చేరుకో గల అత్యున్నత స్థితికి చేరవేసే ఒక సంపూర్ణ సాంకేతిక పరిజ్ఞానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, సూపరిటిండెంట్ పాల్గొన్నారు.

పర్వతగిరి : పర్వతగిరి :మండల కేంద్రంలోని విజడమ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులతో యోగాసనాలు సూర్య నమస్కారాలు చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దేవేందర్ మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా ఒత్తిడి తగ్గించడానికి యోగా ఉపయోగ పడు తుందన్నారు. క్రమం తప్పకుండా యోగాభ్యాసం చేయడం వల్ల శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని విశ్వజెనిత్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఇంటర్నేషనల్ యోగా డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఎర్రబెల్లి హరికుమార్ విద్యార్థులతో యోగా ఆసనాలు సాధన చేశారు. యోగా వల్ల మానసిక, శారీరక ఆరోగ్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దైనందిన జీవితంలో మానసిక ప్రశాంతత సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా ఎంతో అవసరమని పర్వతగిరి ఎంపీడీఓ శంకర్ నాయక్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిఓ పాక శ్రీనివాస్, సిబ్బందితో కలిసి యోగాలో పాల్గొన్నారు. వర్ధన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో వర్ధన్నపేట రూరల్ మండల కేంద్రం ఇల్లంద గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ యోగాలో పాల్గొన్నారు. ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులు యోగాలో పాల్గొన్నారు. ఉప్పరపల్లిలో గ్రామైఖ్య సంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీసీ కొమురయ్య, ఆరోగ్య ఉప కేంద్రం మణికంఠ, కాకతీయ గ్రామైఖ్య సంఘాల అధ్యక్షులు రజిత, భవాని, వీవో అసిస్టెంట్ మమత పాల్గొన్నారు.

నెక్కొండ : దైనందిన జీవితంలో ఒత్తిడికి దూరంగా ఉండేందుకు యోగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, యోగాతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆర్‌డీఎఫ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చేరాలు అన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్లవాడ గ్రామంలోని ఆర్డీఎఫ్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా ఆసనాలు వేశారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులతో పాఠశాల ఆవరణలో యోగా ఆసనాలు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగా సాధనతో ఏకాగ్రత పెంపు

యోగా మాస్టర్ యార్లగడ్డ అరుణ

నవతెలంగాణ-గోవిందరావుపేట



యోగా సాధనతో ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత సాధ్యమని యోగా మాస్టర్ యార్లగడ్డ అరుణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బీజేపీ మండల అధ్యక్షులు మద్దినేని తేజరాజు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించగా బీజేపీ జిల్లా ప్రచార కార్యదర్శి రుద్రారపు సురేష్ హాజరై మాట్లాడారు. యోగా అనేది పూర్వీకులు మనకు ఇచ్చిన వరమని,ఏ పని చేసే వారైనా కనీసం రోజుకు ఒక గంట యోగా చేస్తే జబ్బులు దరిచేరవన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బొమ్మెరపోయిన బిక్షం, మహిళా మోర్చాఅధ్యక్షురాలు అంకిరెడ్డి రమాదేవి, పాక సమ్మయ్య, అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మద్దినేని శ్రీనివాస్, అజ్మీరా లలిత, బెల్లి లింగయ్య, రాజారపు రామచంద్రు, జల్లెల రమేష్, ఎడమ మల్లేష్, రవీందర్‌రెడ్డి గుగ్గిల సమ్మయ్య కోడి మల్లయ్య యోగాలో పాల్గొని ఆసనాలు వేశారు.

పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (సెక్యులర్) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పెండ్యాల దేవరాజ్

నవతెలంగాణ-గోవిందరావుపేట



తాతలు తండ్రుల కాలం నుండి సాగు చేసుకుంటున్న పోడు భూముల రైతులకు హక్కు పత్రాలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (సెక్యులర్) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పెండ్యాల దేవరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పోడు రైతులకు హక్కు పత్రాలు కల్పించాలంటూ 163వ జాతీయ రహదారిపై రాస్తారోకో, స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు పోడు రైతులతో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా డాక్టర్ దేవరాజ్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు పోడు భూములకు హక్కు పత్రాలు, పాసుపుస్తకాలు, వ్యవసాయ రుణాలు సబ్సిడీపై విత్తనాలను అందజేసి ఆదుకోవాలని కోరారు. పోడు రైతులు సాగు చేసుకుంటున్న భూములలో అటవీ అధికారులు అక్రమంగా నాటిన చెట్లను సంబంధిత రైతులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టాన్ని గిరిజన ఇతర రైతులకు కూడా వర్తించేలా చట్టాన్ని రూపొందించాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తాహసిల్దార్ సతీష్‌కు అందించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రయ్య, మండల అధ్యక్షులు రేగ నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, వెంకటరామిరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, బాలరాజు మండల ఉపాధ్యక్షులు, కల్తీ సాంబయ్య, మండల ఉపాధ్యక్షులు, ఉప్పలయ్య సహాయ కార్యదర్శి పాల్గొన్నారు.

నీట్ పరీక్షను రద్దు చేయాలని ధర్నా

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

నీట్ పరీక్ష పత్రాల లీకేజి బాధితులను కఠినంగా శిక్షించాలని, పరీక్షను రద్దు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు డిమాండ్ చేశారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వ పాలనలో నీట్ పరీక్ష లీకేజీ అక్రమాలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో శుక్రవారం నిరసన, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ మే 5న నీట్ పరీక్ష నిర్వహించగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు పరీక్ష రాశారని తెలిపారు. ఇటీవల ప్రకటించిన నీట్ ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఆందోళనలు చేయడం, ప్రశ్న పత్రాలను లీక్ చేసినట్లు స్వయంగా బాధితులు ఒప్పుకున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్‌ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజు, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



అపరిచితులకు ఆశ్రయం కల్పించొద్దు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

అపరిచిత వ్యక్తులకు, అనుమానితులకు ఆశ్రయం కల్పించొద్దని సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ గిరిజనులకు సూచించారు. శుక్రవారం మండలంలోని బూటారం గ్రామాన్ని ఎస్ఐ, సిఐలు పరిశీ లించారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా గిరిజ నులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. సోలార్ లైట్స్, ఇతర కనీస అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. వర్షాకాలం మొదలైందని విష జ్వరాలు సోకే ప్రమాదం ఉందని గిరిజనులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కొంతమంది వారి స్వార్థ ప్రయోజనాల కోసం గ్రామాల్లో చొరబడి తలదాచుకునే ప్రయత్నం చేస్తారని, అలాంటి వారికి ఆశ్రయం కల్పించ వద్దన్నారు. అలాంటి వారిని గుర్తించి మాకు సమాచారం అందించాలని తెలిపారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులతో పాటు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-తాడ్వాయి

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, మోసాలపై అప్రమత్తంగా ఉండాలని తాడ్వాయి పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ధనసరి వెంకన్న అన్నారు. శుక్రవారం మండలంలోని కాటాపూర్, రంగాపూర్ గ్రామాల్లో పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

రంగాపూర్ నుంచి బస్ సర్వీస్ ప్రారంభం

నవతెలంగాణ-తాడ్వాయి

వరంగల్-2 డిపో ఎక్స్‌ప్రెస్ సర్వీస్ బస్సు శుక్రవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం రంగాపూర్ గ్రామం నుండి ఉప్పల్ ఎక్స్ రోడ్ (హైదరాబాద్)కు కొత్త ఆర్టీసీ బస్ సర్వీస్ ను ఆర్టీసీ వరంగల్-2 డిపో మేనేజర్ జి సురేష్, అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సర్వీసు ఉదయం 10 గంటలకు రంగాపూర్ నుండి బయలుదేరి బీరెల్లి, కాటాపూర్, తాడ్వాయి మీదుగా హైదరాబాద్‌కు సర్వీస్ నడవనుంది. గత ఎన్నో సంవత్సరాల ఏజెన్సీ ప్రజల కోరిక తీరినందుకు ఆర్టీసీ వరంగల్-2 డిపో మేనేజర్ సురేష్ అసిస్టెంట్ మేనేజర్ జోష్నాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



బండ్ ప్లాంటేషన్ పనులు ప్రారంభించాలి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



చెరువు కట్టలపై బండ్ ప్లాంటేషన్ పనులను ప్రారంభించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఉద్యానవన విభాగ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా కమిషనర్ శుక్రవారం వరంగల్ పరిధి క్రిస్టియన్ కాలనీలో గల నర్సరీ, గొర్రెకుంట ప్రాంతంలో గల కట్టమల్లన్న చెరువు, ఎనుమాముల ప్రాంతం, ముసలమ్మ కుంట ప్రాంతాల్లో పర్యటించి బండ్ ప్లాంటేషన్ కార్యచరణ ప్రణాళికను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమి షనర్ క్రిస్టియన్ కాలనీ నర్సరీని పరిశీలించి పెంచబడుతున్న మొక్కలు, నిల్వ స్థితిగతులు అడిగి తెలుసుకుని మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉండాలన్నారు. నగర పరిధిలో కుంటలు, చెరువులు ఆక్రమణకు గురికాకుండా కట్టలపైన మొక్కలను పెంచాలని, అందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కమిషనర్ అన్నారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమేష్, హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రిన్సి తదితరులు పాల్గొ న్నారు.

ఘనంగా అగ్ని మినిస్ట్రీస్ 32వ వార్షికోత్సవం

నవతెలంగాణ-కాశిబుగ్గ



అగ్ని మినిస్ట్రీస్ 32వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం వెంకట్రామ జంక్షన్ సమీపంలోని లక్ష్మీపురంలో ఘనంగా నిర్వహించారు. అగ్ని మినిస్ట్రీస్ వ్యవ స్థాపకుడు బిషప్ డాక్టర్ ఎస్ ప్రేమ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ స్పీకర్ రెవ డాక్టర్ శాలెం విక్రాంత్‌వర్ధన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులు నీతి మార్గంలో నడవాలని, ఎదుటి వ్యక్తిని ప్రేమించాలని, మంచి మార్గములను నేర్చుకోవాలని అప్పుడే పరలోక రాజ్యానికి వెళ్లగలుగుతారని బోధించారు. కార్యక్రమంలో స్థానిక సంఘ పెద్దలు నర్రా సాగర్, పోలెపాక జాన్సన్, పసునూరి యాకోబు, కొంగర కుమార్, సతీష్, సురేష్, సుజిత్, ఆదిత్య పాస్టర్లు జూపాక యాకోబ్, సువర్ణ రాజ్, కాలేబు ఆరోగ్యం, నవీన్, రాజు,తదితరులు పాల్గొన్నారు.

ధర్మయ్యకు పలువురి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా ధర్మయ్య తండ్రి జిల్లా రాములు మరణించగా శుక్రవారం మాజీ జడ్పీటీసీ పర్వతగిరి మేడిశెట్టి రాములు మత దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్,గంగాధర్ రావు,సురేందర్ రావు,పోకల శంకర్,సునీల్ రావు, మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, నాయకులు గోనె సంపత్, నిరంజన్, మల్లేశం, సతీష్‌రావు, ఏకాంతం, బొట్ల భాస్కర్, బొట్ల కిష్టయ్య, బరిగెల వెంకటేశ్వర్లు, కనకరాజు, రమేష్ పాల్గొన్నారు.

సెల్ ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన గడ్డం కుమారస్వామికి చెందిన ఐక్యూ మొబైల్ ఫోన్ ఈ నెల 27న పోగొట్టుకోగా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా కనిపెట్టి శుక్రవారం పిలిపించి తన ఫోన్ అప్పగించినట్లు ఎస్సై జి వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా కుమారస్వామి పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ వెంకట్రామ్, కానిస్టేబుల్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

సాగులో భూసార పరీక్షలే కీలకం

నవతెలంగాణ-చెన్నరావుపేట

సాగులో ఎరువులు వినియోగం తగ్గించడంతో పాటు పంట దిగుబడి పెంచడంలో భూసర పరీక్షలే కీలకమని జిల్లా వ్యవసాయ అధికారి డి ఉషాదయాళ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఉప్పరపల్లి, కోనాపురం, జల్లి, పాపయ్యపేట, అమీనాబాద్ గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు భూమి సారవంతంపై అవగాహన లేక ఇష్టానుసారంగా ఎరువులు వినియోగిస్తున్నారని, దీంతో పెట్టుబడి పెరగడంతో పాటు పోషకాలు తగురీతిలో అందగా భూమి నిస్సరమై పోతుందన్నారు. రైతులు పత్తి, వరి పంటలలో దిగుబడి పెరగాలని ఆశతో నత్రజని, భాస్వరం, పొటాషియం ఎరువులకే ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. దీంతో నీళ్లలో క్రమంగా సమతుల్యం లోపిస్తుందని తెలిపారు. వరి, పత్తి పంటలలో



ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తలు భూసార పరీక్షలు చేసే విధానం డెమో ద్వారా రైతులకు, వ్యవసాయ విస్తరణ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే. నగేష్, పి. సారంగం, సి.హెచ్. కష్టారెడ్డి, శశికాంత్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో పనులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనుల్లో ఇంకా ఏమైన పనులు మిగిలి ఉంటే వాటిని నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివద్ధి పనుల పురోగతి, చేపట్టాల్సిన కార్యాచరణపై ఎంపీడీవోలు, ఈఈలు, ఏఈలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్‌బుక్స్, పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీపై అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ అభి,వృద్ధి పనులను పూర్తి చేయడంపై అధికారులు మరింత



శ్రద్ధ పెట్టాలన్నారు. పాఠశాలల్లో పెయింటింగ్ పనులు మొదలు కాబోతున్నాయన్నారు. అభివృద్ధి పనుల సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీవో నాగ పద్మజ, డీఈవో డాక్టర్ అబ్దుల్ హై, మెప్మా పీడీ భద్రు నాయక్, ఎంపీడీవోలు, ఈఈ, ఏఈలు పాల్గొన్నారు.

కూరగాయల వ్యాపారులకు అండగా ఉంటాం



- ఛాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ వ్యాపారులకు అన్ని విధాలా అండగా ఉంటామని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని చార్‌బౌలి పద్మశాలి ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ పొదుపు, మార్కెటింగ్ పరస్పర సహాయక సహకార సంఘం మొదటి వార్షికోత్సవ సమావేశం బిట్ల కష్ణ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఛాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యాపారులు ఏర్పాటు చేసుకున్న పొదుపు, మార్కెటింగ్ సహకార సంఘం మరింత అభివద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కోపరేటివ్ రిజిస్టర్ సంజీవరెడ్డి మాట్లాడుతూ సంఘం బలోపేతానికి మ్యాచింగ్ గ్రాంట్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రమేష్ బాబు చైల్డ్ వెల్ఫేర్ మాజీ చైర్మన్ మండల పరశురాములు, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్, సంఘం సభ్యులు పాపాని భాస్కర్, సామల రాజు, సూరయ్య, మురళి, ప్రకాష్, శేఖర్, మహేష్, హరి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

నవతెలంగాణ-ఖానాపురం

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. స్వరాష్ట్రం సాధిస్తే దానివల్ల ప్రజలకు పొందే లబ్ధిని ప్రజానీకానికి వివరిస్తూ ప్రజలందరినీ ఒక తాటి మీదికి తీసుకు వచ్చి సకుల జనుల సమ్మె పేరుతో తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించిన ఘనత ఆయనదే అని గుర్తు చేశారు.జయశంకర్ సార్ జీవితాన్ని ఆశయంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈగల భారతి,



సీనియర్ అసిస్టెంట్ పథ్విరాజ్, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, బోడ పూలు, భాష బోయిన ఐలయ్య, ఆఫీస్ సబార్డినేట్స్ చంద్రమోహన్, రమేష్‌లతో పాటు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల పనులను వెంటనే పూర్తిచేయాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**



నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులలో ఇంకా ఏవైనా పనులు మిగిలి ఉన్నట్లయితే నాణ్యతతో వాటిని త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతి, చేపట్టాల్సిన కార్యాచరణపై ఎంపీడీవోలు, ఈఈలు, ఏఈలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీపై అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అమ్మఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేయడంపై అధికారులు మరింత శ్రద్ధ పెట్టాలన్నారు. పాఠశాలల్లో పేయింటింగ్ పనులు మొదలు కాబోతున్నాయన్నారు. అభివృద్ధి పనుల సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలన్నారు. ఈసమావేశంలో డీఆర్డీవో నాగపద్మజ, డీఈవో డాక్టర్ అబ్దుల్‌హై, మెప్మాపీడీ భద్రునాయక్, ఎంపీడీవోలు, ఈఈ, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఫెన్సింగ్ తొలగింపు



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట నుండి మాందారిపేటకు వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన జెడ్పీఎస్ఎస్ బాలుర పాఠశాల సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ వేసిన ఫెన్సింగ్‌ను శుక్రవారం ఎన్పీడీసీఎల్ ఏడిఏ దేవేందర్‌నాయక్ పర్యవేక్షణలో విద్యుత్‌సిబ్బంది తొలగించారు. రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ సిబ్బంది ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. మాందారిపేట నుండి ప్రగతి సింగారం వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టడంతో సంబంధిత కాంట్రాక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఫెన్సింగ్ పక్కనుండి రోడ్డునిర్మాణం చేపట్టారు. రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో ట్రాన్స్‌ఫార్మర్‌కు వేసిన ఫెన్సింగ్ రోడ్డును ఆక్రమించడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై స్పందించిన ఏడిఏ దేవేందర్‌నాయక్ విద్యుత్‌సిబ్బందితో ఫెన్సింగ్ కటింగ్ చేయించారు. త్వరలో ఇబ్బంది లేకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ సంతోష్, విలేజ్ హెల్పర్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

అధిక ఫీజుల దోపిడీ చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలను మూసి వేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థుల తల్లిదండ్రుల నుం డి అధిక ఫీజులు వసూళ్లతో దోపి డీ చేస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థలను వెంటనే మూసివేయా లని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అధికారులను డి మాండ్ చేశారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలో సంఘం: కేయూ అధ్యక్షులు దూడపాక నరేందర్ అధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి నరేష్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి విచ్చలవిడిగా భారీ మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తున్నా విద్యాశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రైవేట్ విద్యాసంస్థల మీద చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడంసిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ కేయూ ఇంచార్జ్ మచ్చ పవన్‌కళ్యాణ్, ఉపాధ్యక్షులు హర్షం చరణ్, భరత్, అశోక్ కిరణ్, నవీన్ సురేష్, జితేష్, మంజునాథ్, నాగరాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వేలేరు విద్యార్థులకు వాహనం ఏర్పాటు



నవతెలంగాణ-వేలేరు

వేలేరులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వేలేరు విద్యార్థులు ఆ పాఠశాల హెచ్ఎం లీలాబాయి తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసిన ఉచిత వ్యాన్ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం లీలాబాయి మాట్లాడుతూ వేలేరు ఎంపీపీఎస్‌లో విద్యార్థుల నమోదుశాతాన్ని పెంచడానికి విద్యార్థులకు స్వంత ఖర్చులతో ఉచితంగా వ్యాన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశానన్నారు. వేలేరు గ్రామంలోని ప్రాథమిక స్థాయి 1-5 వతరగతి విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు.

డయాలసిస్ రోగులకు యశోదలో కొత్త జీవితం

- **నెఫ్రాలజిస్ట్ డాక్టర్ పొన్న అరుణ్ కుమార్**



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

యశోద ఆసుపత్రిలో డయాలసిస్ రోగులకు ఆధునిక వైద్య చికిత్సతో కొత్త జీవితాన్ని అందించినట్లు నెఫ్రాలజిస్ట్ డాక్టర్ పొన్న అరుణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం హన్మకొండ నక్కలగుట్టలోని యశోద హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కిడ్నీ సమస్యలు కలిగిన రోగులలో సుజాత ఒకరు. కిడ్నీలు విఫలమై 10 నెలలుగా డయాలసిస్పై ఆధారపడిన ఆమె తీవ్రమైన మూత్ర ఇన్ఫెక్షన్, తక్కువ రక్తపోటుతో యశోద హాస్పిటల్ క్రిటికల్ కేర్ విభాగంలో చేరగా ఆధునిక వైద్యసేవలతో బెలూన్ యాంజియోప్లాస్టీని నిర్వహించి ఆమె క్రియేటినిన్ స్థాయిలను గణనీయంగా మెరుగుపరిచి, డయాలసిస్ అవసరాన్ని తొలగించినట్లు వివరించారు.

పంథినిలో వాటర్ ప్లాంట్ ప్రారంభం



నవతెలంగాణ-ఐనవోలు

మండల పరిధిలోని పంథినిలో బాలవికాస వారి సహకారంతో గ్రామంలో నిర్వహించే నూతన వాటర్ ప్లాంట్ రిబ్బన్ కట్ చేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. అనంతరం పార్టీ నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్‌గౌడ్, నాయకులు బాలవికాస సభ్యులు గ్రామస్తు లు తదితరులు పాల్గొన్నారు.

హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-హసన్‌పర్తి

హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి రాంకిషన్‌రాజ్ తెలిపారు. మండలంలోని అర్హులైన దరఖాస్తుదారులు 3వ తరగతి ఉత్తీర్ణత పొంది 4వ తరగతిలో అడ్మిషన్ పొందేందుకు నేడు శనివారం ఉదయం 10 గంటలకు హసన్‌పర్తి ప్రభుత్వ బాలు ర హైస్కూల్‌లో ఉపాధ్యాయుడు వాసుదేవరావుకి రిపోర్టు చేసి ఫిజికల్ టెస్టులకు హాజరుకావాలని కోరారు.

నేడు కిట్స్‌లో సిల్వర్ జూబ్లీ బ్యాచ్ అలూమ్ని సంబురాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలో ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డులోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం అలుమ్ని మీట్ అండ్ సిల్వర్ జూబ్లీ బ్యాచ్ రీయూనియన్ క్లాస్ ఆఫ్ 1999 సంబురాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప పారిశ్రామిక వేత్తలుగా, నిష్ణాతులైన ఇంజనీర్‌లుగా ఉన్న కిట్స్ పూర్వ విద్యార్థులందరూ, కిట్స్‌వా-నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్ ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. కిట్స్ క్యాంపస్ ఆడిటోరియంలో జరిగే "అలమ్ని మీట్ అండ్ సిల్వర్ జూబ్లీ బ్యాచ్ రీయూనియన్- క్లాస్ ఆఫ్ 1999 సంబురాలకు ముఖ్య అతిథిగా వసంత టూల్స్, క్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్, కిట్స్‌వా-నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు దయానంద్ రెడ్డి అనుగుటి, గౌరవ అతిథిగా హైదరాబాద్‌కి చెందిన కిట్స్‌వా-నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీధర్ నాగులవంచ హాజరవుతారని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షుడిగా మాజీ రాజ్యసభ సభ్యుడు, కిట్స్ ఛైర్మెన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి హాజరవుతారని తెలిపారు.

యోగాతో మానసిక రుగ్మతలు దూరం

- **వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**



నవతెలంగాణ-సుబేదారి

ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా రోగాలను దూరం చేసుకోవచ్చునని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా ఆయుష్, యువజన క్రీడల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలోఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, అదనపు కలెక్టర్ రాధికగుప్తా, ఆయుష్ ఆర్డెడి రవినాయక్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యత, ప్రయోజనాల గురించి ప్రజలకు తెలియజేసేందుకు యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారన్నారు. ప్రపంచ స్థాయిలో యోగాపై ప్రజలకు అవగాహన కల్పించడం, దీనిని జీవనశైలిలో భాగం చేసుకునేలా ప్రజలను ప్రేరేపించడం దీని ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. యోగా దినోత్సవం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి అపోహలను నివృత్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శరీరాన్ని అనేక వ్యాధుల నుంచి దూరంగా ఉంచడంతో పాటు, మీ మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపర్చుకోవచ్చునన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్య రక్షణకు, ఒత్తిడి నివారణకు యోగా చాలా ఉపయోగపడుతుందని అన్నారు.

యోగాను రోజువారి జీవన విధానంలో భాగంగా చేసుకోవాలని, రోజు క్రమం తప్పకుండా యోగా చేస్తే రోగాలు రావని ఉన్న రోగాలు నయం అవుతావని తెలిపారు. యోగ విశిష్టతను ప్రపంచ దేశాలు గుర్తించాయన్నారు. రోజు 10 నిమిషాలు ధ్యానం చేస్తేరోజంతా మానసికంగా శారీరకంగా హుషారుగా ఉంటారని, ఇది పిల్లలకే కాదు పెద్దలకు కూడా చాలా ముఖ్యమన్నారు. యోగాలో భాగంగా ప్రాణాయామం, ధ్యానం రోజు చేయాలని యోగ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు ఈవీ.శ్రీనివాసరావు, జిల్లా అధికారులు వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష అవకతవకలపై ప్రధాని స్పందించాలి : డీవైఎఫ్ఐ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని భారత ప్రజాతంత్రయువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహం దగ్గర డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాల వల్ల దేశంలో 24లక్షల మంది విద్యార్థులు నష్టపోయారని, ప్రశ్నాపత్రం లీక్‌చేసి, రూ.30 లక్షల నుంచి రూ.50లక్షలకు అమ్ముకున్నారని విచారణలో వెలుగు చూసినా ఇప్పటి వరకు దేశప్రధాని నోరుమె దపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం స మంజసం కాదని బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే అక్రమాలు జరిగాయని, ప్రశ్న పత్రాల ను లీక్‌చేసి అమ్ముకోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు దోషులను శిక్షించకపోవడం విడ్డూరమని, ఎన్‌టిఏ నిర్వహించిన పరీక్షల్లో అనేక అక్రమాలు వెలుగులోకి వస్తున్నా కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని, అక్రమాలు జరగాయని ప్రభుత్వమే చెబుతున్న పరీక్షలు ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో మాదిరిగా రాష్ట్రాల్లోనే పరీక్షలు నిర్వహించాలని, కేంద్రస్థాయిలో పరీక్ష నిర్వహించడం వల్ల అక్రమాలకు తావిస్తుందనిన్నారు.

హర్యానా, బీహార్, గుజరాత్ రాష్ట్రాలు కేంద్రంగా జరిగి న అక్రమాలపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించి వి ద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శులు మంద సురేష్, ఓర్సు చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు మొలుగూరి అశోక్, ఎం.సతీష్, శివరాత్రి కరుణాకర్, సముద్రాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ వర్ధంతి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ సిద్ధాంతకర్త డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ 13వ వర్ధంతి సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఏకశిలా పార్కులోని ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా బతికిన మహానుభావుడు జయశంకర్ అని కొనియాడారు. సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తిచాటడంతో పాటు జనాన్ని జాగృతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, తుది శ్వాస వరకు తెలంగాణ కోసమే పరితపించారని గుర్తు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో రహిమున్నీసాబేగం, గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, లీగల్ సెల్ ఛైర్మన్ తోట వెంకటరాజ్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్, మాజీకార్పొరేటర్లు వీరగంటి రవీందర్, మాధవిరెడ్డి, చీకటి ఆనంద్ నలుబోల సతీష్, డివిజన్ అధ్యక్షులు వల్లాపు రమేష్, పలడుగుల ఆంజనేయులు, అంకేశ్వరపు సురేందర్, గుంటి స్వప్న, సింగారపు రవి ప్రసాద్, తాళ్ళపల్లి మేరీ,కోడిపాక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

55వ డివిజన్ భీమారం చౌరస్తాలో...

తెలంగాణ జాతిపిత దివంగత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని 55వ డివిజన్ భీమారం చౌరస్తాలో జయశంకర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ సంగాల విక్టరీబాబు, ఎర్రగట్టుగుట్ట మాజీ ఛైర్మన్ చింతల లక్ష్మన్, 55వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు అటికం రవీందర్, హసన్‌పర్తి మండల అధ్యక్షుడు బండి రజనికుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి నాయకపు శ్రీనివాస్, 55వ డివిజన్ యూత్ అధ్యక్షులు గుంజే సాయికుమారు, బిఆర్ఎస్ పార్టీ భీమారం అధ్యక్షులు రాయకంటి సురేష్, బేతేల్లి యాకయ్య, మెరుగోత్తు రఘు, బూర రాంరాజ్, ఉప్పుప్రభాకర్, బూర రామకష్ణ, ఉప్పు రమేష్, సమ్మయ్య, దేవర సమ్మయ్య, సూరయ్య, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం







నవతెలంగాణ-ఎన్‌జీఓస్ కాలనీ

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ ఎన్ఐటీలో శుక్రవారం డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్‌సుబుది 10వ ఎడిషన్ ఇండోర్ గేమ్స్ కాంప్లెక్స్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రిజిస్ట్రార్, విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దామెర : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలో ఏపీఓ శారద ఆధ్వర్యంలో ఒగ్లాపూర్‌లోని ఈరాయి చెరువు వద్ద ఉపాధి హా మీకూలీలు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

శాయంపేట : ప్రతిరోజు యోగాసనాలు వేయడం వల్ల ఆరోగ్యవంతంగా జీవిస్తారని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మోతే రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంజెబీపీ గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం విద్యార్థులకు యోగా ఎనాలను వేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.

పింగిళి కళాశాలలో ....

వడ్డేపల్లి పింగిళి ప్రభుత్వ మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య బి.చంద్రమౌళిఅధ్యక్షతన ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవం వేరువేరుగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక యోగా గురువు మాధవి ధ్యానం గురించి, ధ్యానంలో గల వివిధ స్థాయిలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో యోగ చేయడం చాలా అవసరం అన్నారు. ఆధునిక జీవన విధానంలో మానవశరీరానికి శ్రమ లేకుండా పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుహాసిని, అకాడమీ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.పార్వతి, కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి.రామకష్టారెడ్డి, డాక్టర్‌మాధవి, డాక్టర్ రజిత, ప్రోగ్రాంఆఫీసర్లు రాధిక,మంగమ్మ పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : 21వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు ప్రాంగణంలోని బాస్కెట్ బాల్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'యోగఫర్‌సెల్ఫ్ అండ్ సొసైటీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కెయు రిజిస్ట్రార్ మల్లారెడ్డి మాట్లాడుతూ నిత్య జీవితంలో యోగా ముఖ్య భూమిక వహిస్తుంది అన్నారు. నిత్య జీవన విధానంలో యోగా భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కేయూ సమన్వయ అధికారి ఆచార్య ఈసం నారాయణ, ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్, ఆచార్య వి.రామచంద్రం, ఆచార్య వై.వెంకయ్య, ఆచార్యఎస్.జ్యోతి, ఆచార్య ఎన్.ప్రసాద్, డాక్టర్ అటబట్ ప్రసాద్, విద్యా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రణధీర్ రెడ్డి, నెహ్రూ యువక కేంద్ర అధికారి అన్వేశ్, భండారి అష్టాంగ యోగ సేవా సమితి నిర్వాహకులు భండారి మొగిలయ్య, వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు దేసిని లక్ష్మీ నారాయణ గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఐనవోలు

ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసి పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని పంథిని, ఒంటిమామిడిపల్లి జెడ్పీఎస్ఎస్, ఎంపీఎస్‌లో వేరేవేరుగా నిర్వహించిన కార్యక్రమాలకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డితోపాటు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందిస్తున్నారని ఉచితంగా అందిస్తున్న విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేను హెచ్ఎం, ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు ప్రతాప్ రత్నకుమార్, ఆనందం, ఉపాధ్యాయులు అనురాధ, ఏఏపీ చైర్మన్లు జ్యోతి, మాధవి, ఎం ఈఓ, ఎంపీడీవో, తహశీల్దార్, ఎంపీటీసీ, పిఎసిఎస్ డైరెక్టర్, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, రాజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎంపీపీ మధుమతి

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యనందిస్తున్నారని ఎంపీపీ మార్నేని మధుమతిరవీందర్‌రావు అన్నారు. బడిబాటలో భాగంగా వివిధ పాఠశాలలకు వెళుతున్న 15 మంది విద్యార్థులను ఎంపీపీ మండల కేంద్రంలోని జెడ్పీఎస్‌ఎస్ లో చేర్పించారు.

కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా పలు అర్హత పరీక్షలను నిర్వహించాల్సిన కేంద్ర పరీక్షల నిర్వహణ సంస్థ ఎన్‌టిఏ తన అసమర్థ నిర్వహణ తీరుతో విఫలమైందని దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని కేయూ బీఆర్ఎస్‌వీ విభాగం ఇంచార్జ్ జెట్టి రాజేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కేయూ పిడిఎఫ్ బాధ్యులు డాక్టర్ పాలమాకుల కొమురయ్య, పరిశోధక విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఉషన్‌నాయక్‌లతో నిర్వహించిన సమావేశంలో జాతీయ పరీక్షల నిర్వహణ ఏజెన్సీ పనితీ రు దేశ విద్యావ్యవస్థకి మచ్చతెచ్చే విధంగా ఉందన్నారు. ఈ సమావేశంలో దే వేందర్,హంస అధ్యక్షుడు గుండు సురేష్, ప్రభాకర్, తిరుపతి, రమేష్, రాజేష్ పాల్గొన్నారు.

ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

అధ్యాపక ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మేన శ్రీను తెలిపారు. తెలంగాణా మైనారిటీల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న జూనియర్ లెక్చరర్ పోస్టులు తెలుగు, భౌతికశాస్త్రం, వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, పిజిటి, ఆంగ్లంలను అవుట్ సోర్సింగ్ పద్ధతి ద్వారా భర్తీ చేయుటకు అర్హులైన హనుమకొండ జిల్లా నివాస అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తులు బయోడేటాతో పాటు విద్యార్హతలు నకలు కాపీలు ఈనెల 22 నుండి 25సాయంత్రం 4 గంటలలోపు హనుమకొండలోని జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో అందించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8074994073 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దగ్ధం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నీట్ యూజీ ప్రవేశ పరీక్ష ఫలితాలు నిబంధనల ప్రకారం ఈనెల 14వ తేదీన విడుదల కావాల్సి ఉండగా ముందస్తుగా విడుదల చేయడంలోనే పరీక్షల నిర్వహణలో లోపాలున్నాయని చెప్పకనే చెప్పినట్టున్నాయని నీట్ యూజీ -2024లో జరిగిన అవకతవకలపై ప్రధాని మోదీ స్పందించాలని వారు డిమాండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ ముందు పిడిఎస్‌యూ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టి బొమ్మను దహనం చేసారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ పీడీఎస్‌యూ నాయకులు నర్సింహా, సూర్య శివ, సందీప్, తరుణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సుబేదారి

గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షలకు హాజరయ్యే మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మేన శ్రీను తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్హులైన అభ్యర్థులు ఈనెల 22లోపు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మైనార్టీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలోని అర్హులైన 100 మంది మైనార్టీలను ఎంపిక చేసి 45 రోజులపాటు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ ద్వారా శిక్షణ అందించబడునని మరిన్ని వివరములకు హనుమకొండలోని ఐడీఓసి కాంప్లెక్స్ 2వ ఫ్లోర్‌లో ఎస్9 జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి కార్యాలయంలో లేదా 7330990322లో సంప్రదించాలని ఆయన కోరారు.

కిట్స్‌లో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అం తర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వ హించా రు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ యోగా వల్ల మానవ శరీరంలో శక్తి, సమతుల్యత, నూతనోత్తేజం పెరుగుతాయన్నారు. మానవ ఆరోగ్యాన్ని కాపాడేందుకు మన దైనందిన జీవితంలో సమతుల్యతను నెలకొల్పడమే యోగా. యోగా శ్వాస మరియు ఆసనాలతో ముడిపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారి, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అధ్యాపకులు, వివిధ విభాగాధిపతులు, డీన్‌లు, అధ్యాపకులు, సిబ్బంది 120 మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారు

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

హనుమకొండ చౌరస్తా :

తెలంగాణలో నిబంధనలను పాటించని ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి జన సమితి రాష్ట్ర కార్యదర్శి కేశపాక తరుణ్ ప్రభుత్వ విద్యాశాఖ అధికారులను కోరారు. ఎన్‌సీఈఆర్‌టీ ముద్రించిన పాఠ్యపుస్తకా లకు బదులు సొంత పుస్తకాలు ముద్రించి విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలు విక్రయిస్తున్నాయన్నారు. సొంత పుస్తకాలను రూ.10 వేల నుంచి రూ.15 వే లకు బలవంతంగా విద్యార్థులకు విక్రయిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసు కోవాలని కోరారు.

ఆచార్య జయశంకర్ సార్‌కు ఉద్యమకారుల ఘన నివాళి

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సట్ల సత్యనారాయణ, డాక్టర్ అయివుద్దీన్, కోలా అశోక్, కన్నెబోయిన ఐలయ్య, కే.ప్రవీణ్, జనగామ పోచయ్య, ధర్మయ్య, సాగర్, రవీందర్, జాగృతి మహేష్, వామన్ రావు, దుర్గయ్య, పోత రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ...

మహాదేవపూర్ మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ వై.సరిత మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఏర్పాటులో ముఖ్య పాత్ర పోషించారని తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుగాంచి తెలంగాణ కోసం తనజీవితాన్ని అంకితం చేసిన మహనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సదాశివ్, సమ్మయ్య సదానందం విజయరామారావు శ్వేత రమాదేవి పిన్నయ్య పోచయ్య నాన్ టీచింగ్ స్టాఫ్ లక్ష్మణ్ రాజయ్య లు పాల్గొన్నారు.

నిథమ్‌లో టూరిజం కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్

నవతెలంగాణ-భూపాలపల్లి



నిథమ్‌లో టూరిజం కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేషనల్ ఇనిస్టిట్యూట్ అఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథమ్) గచ్చిబౌలి, హైదరాబాద్‌లో టూరిజం కోర్సులు చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఆమోదిత కళాశాల నిథమ్‌లో ఇంటర్, డిగ్రీలో బీఎస్సీ, బీబీఏ, ఎంబీఏ అడ్మిషన్ల ప్రక్రియ కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇందులో టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయస్థాయి కంపెనీలలో పని చేసే అవకాశం లభిస్తుందని అన్నారు. క్యాంపస్ ఇంటర్వ్యూలతో పాటు దేశంలోని హాస్పిటాలిటీ ఇండస్ట్రీలో అవకాశాలు లభిస్తాయన్నారు. జాతీయ స్థాయి విద్యావిధానంతో నిథమ్‌లో ఉన్నత ప్రమాణాలతో కోర్సులు అందిస్తున్నదని, అడ్మిషన్స్, మరిన్ని వివరాలకు హైదరాబాద్ నిథమ్ కార్యాలయం నెంబర్‌లను 9553700034, 9553700035 సంప్రదించాలన్నారు.

అబాది భూములను పరిశీలించిన ఆర్డీఓ

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్ల లోని కాపురం ఓసిపి బ్లాక్-1 ఉపరితలంలో కోల్పోతున్న అబాది భూములను భూపాలపల్లి జిల్లా ఆర్డీఓ మంగిలాల్, తహసీల్దార్ రవికుమార్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా టీఎస్ జెన్కో సంస్థ భూములకు పరిహారం ఇవ్వాల్సిన నేపథ్యంలో కాపురం రెవెన్యూ శివారుకు సంబంధించిన 6.31 ఎకరాల అబాది భూములను పరిశీలించారు.నిర్వాసితులతో మాట్లాడారు త్వరలోనే 15మంది అర్హులైన భూ నిర్వాసితులకు పరిహారం ఇవ్వనున్నట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజశేఖర్, జేఏ నరేశ్, సర్వేయర్, జెన్కో అధికారులు, ఎఎమ్మార్ అధికారులలు, నిర్వాసితులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు ఎంపికలు

- ఇంచార్జీ మండల విద్యాశాఖ అధికారి రఘుపతి

నవతెలంగాణ-గణపురం

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నడిచే హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్ 4వ తరగతిలో ప్రవేశాల కొరకు మండలస్థాయి ఎంపికలు నిర్వహించి జిల్లా,రాష్ట్ర స్థాయిలో జరుగు ఎంపిక పోటీలకు విద్యార్థులను పంపించడం జరుగుతున్నదని ఇంచార్జ్ ఎంఈవో కోడెపాక రఘుపతి తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే అభ్యర్థుల వయస్సు 4వ తరగతి కొరకు 8-9 ఏళ్ల (2015 సెప్టెంబర్ 1 నుంచి 2016 ఆగస్టు 31) లోపు ఉండాలన్నారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులని, మండల స్థాయిలో ఎంపిక ఈనెల 25న నిర్వహించబడుతుందన్నారు. మండలస్థాయిలో ఎంపికైన వారిని జిల్లాస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుంది. ఆసక్తి గల విద్యార్థులు పాఠశాల స్టడీ, ఏజ్ సర్టిఫికెట్, లేటెస్ట్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో(కలర్), మూడవ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్ ఒరిజినల్ జిరాక్స్, ఆధార్ కార్డు ఒరిజినల్, జిరాక్స్, కమ్యూనిటీ సర్టిఫికెట్ ఒరిజినల్, జిరాక్స్ పత్రాలతో 25.06.2024 వరకు మండల కేంద్రంలోని ఎంఆర్‌సి భవనంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు కే.సతీష్ సిఆర్‌పిసెల్‌నెంబర్ 9502267400 లో సంప్రదించాలిని కోరారు.

జయశంకర్ సార్‌కు చైర్‌పర్సన్ ఘన నివాళి

నవతెలంగాణ-భూపాలపల్లి



తెలంగాణ రాష్ట్ర సాధన తీవ్రంగా తన తుది శ్వాస వర కు పోరాడిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని భూపాలపల్లి మున్సిపాలి టీ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జయశంకర్ సెంటర్ లో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ టి రాజేశ్వర్ తో కలిసి జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో ఎన్నో ఒడిదొడుకులు ఎదురైనప్పటికిని ఆ ఒడిదుడుకులను జయించి రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారన్నారు. రాష్ట్రంలోని యువత ప్రొఫెసర్ జయశంకర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్లు మేకల రజిత మల్లేష్, జక్కం రవికుమార్, బద్ధి సమ్మయ్య, దార పూలమ్మ కో ఆప్షన్ నెంబర్ దొంగల ఐలయ్య, బండారు రవి, కట్కోజుల రాజు, బుర్ర రాజు, రాముడు, శ్రీకాంత్ పటేల్, పూర్ణచందర్, రాము, తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడిని జయించడంలో యోగా కీలకం







నవతెలంగాణ-భూపాలపల్లి

ఒత్తిడిని జయించడానికి యోగా అవసరమని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్‌హౌస్‌లో ఆయుష్, వైద్యఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా వేడుకల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నేటి కాలంలో ప్రతిఒక్కరూ ఉరుకుల పరుగుల జీవితం గడుపుతూ నిత్యం ఏదో ఒక పని ఒత్తిడికి గురవుతూ మానసిక, శారీరక రుగ్మతలబారిన పడుతున్నారన్నారు. ప్రతీరోజు యోగా, ప్రాణాయామం చేయడం వల్ల ఒత్తిడిని జయించి శారీరకంగా మానసికంగా దఢంగా తయారవుతా రని అన్నారు. నేటి రోజుల్లో ఆయుష్షు పెరిగింది కానీ అనేక వ్యాధులతో మనిషి బాధపడుతున్నాడని, మానసిక స్థితి తగ్గిపోతున్నదని, వ్యాధి నియంత్రణ శక్తికి క్రీడలు, వ్యాయామం, యోగా లాంటివి అలవాటు చేసుకోవాలన్నారు.

అనంతరం యోగా గురువు మాధవాచారిని అదనపు కలెక్టర్ జిల్లా అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధి కారి డాక్టర్ మధుసూదన్, ఆయుష్ విభాగం డాక్టర్ తనూజా రాణి, డిపిఆర్వో శ్రీనివాస్, డిఆర్డీఓ నరేష్, ఉప వైద్యాధికారి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం

భూపాలపల్లి టౌన్ : యోగాతో మానసిక శారీరక ఆరోగ్యం వర్ధిస్తుందని,నిత్య జీవితంలో యోగ భాగం అవ్వాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు అన్నారు. హై కోర్టు ఆదేశాల మేరకు అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని శుక్రవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి స్వయంగా పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో మానసిక శారీరక ఆరోగ్యం బాగుంటుందన్నారు. యోగ చేయడం వలన ఉద్యోగులకు పని ఒత్తిడి తగ్గుతుందని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే.జయరాంరెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రరావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడ్వొకేట్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ , డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావాణి, న్యాయవాదులు, హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన కేంద్రం ప్రతినిధులు, కోర్టు సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..

యోగాతో ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తారని యోగా శిక్షకులు లక్ష్మణ్, రవీందర్, మాధవిలు తెలిపారు. శుక్రవారం ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని హార్ట్ ఫుల్ నెస్ యోగ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జయశంకర్ పార్కులో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగ సభ్యులు బాలరాజు, ఎం.సమ్మయ్య స్వామి, పృథ్వి, శ్రీనివాస్, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

ఎంజీఎం హైస్కూల్లో ...

గణపురం : చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ లో శుక్రవారం యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరుపుకుంటారు. ఇందులో భాగంగా పాఠశాల పిడి మోహన్, పిఈటి రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు యోగా విశిష్టతను తెలియజేసి ప్రాణాయామం, ఉఛ్వాస నిఛ్వాసాలు, ఆసనాలు మొదలగు యోగా క్రియలు విద్యార్థులచే చేయించారు. ఈ సందర్భం గా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ప్రాచీన భారతదేశంలో ఉద్భవించిన ఈ యోగా మానసిక క్షేమం, వెల్నెస్ అభ్యాసాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రోత్స హించడం ద్వారా భారతదేశ ఖ్యాతి దశదిశల వ్యాపించి ఉన్నత శిఖరాలు అధిరోహించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధుకర్, మోహన్, రమేష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రోబెల్ మోడల్ హై స్కూల్ లో ...

మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ హై స్కూల్ లో ఇంటర్నేషనల్ యోగదినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యా ర్థులు, ఉపాధ్యాయులు యోగాలో భాగంగా ధ్యానం సూర్య నమస్కారాలు ఆసనాలు వేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్.కృష్ణ మాట్లాడుతూ యోగ చేయడం వల్ల మానసిక ప్రశాంతత దక్కుతుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా యోగా చేయాలన్నారు అన్ని దేశాలు యోగాను చేస్తూ ప్రస్తుతం ఇంటర్నేషనల్ యోగ డేగ గుర్తింపు పొందిందన్నారు యోగవల్ల మానసిక ప్రశాంతతను పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పబ్బా శివశంకర్ డైరెక్టర్లు యాదగిరి జగన్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీ నారాయణ హై స్కూల్‌లో ...

మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హై స్కూల్ లో శుక్రవారం యోగ దినోత్సవ వేడుకలను కరస్పాండెంట్ ఏ భానుచందర్ ప్రిన్సిపాల్ స్రవంతి డైరెక్టర్ రవి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హార్ట్‌ఫుల్‌నెస్ సొసైటీ నిర్వాహకులు శ్రీ నారాయణ హైస్కూల్ ఘన్‌పూర్‌లో యోగా కోచింగ్ క్లాసులు నిర్వహించారు. యోగా ప్రాముఖ్యతను వివరించారు యోగాలో యోగా ముద్రలు మరియు ఆసనాలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, రమేష్, సంపత్, చారిలు రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఉన్నత పాఠశాలల్లో యోగాపై సిలబస్ జోడించి విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు.

యోగాతో మానసికోల్లాసం : ఎంపీపీ

మల్హర్‌రావు : యోగాతో శారికంగా మానసికొల్లాసని స్తోందని మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని మల్లారం,తాడిచెర్ల, వళ్లెంకుంట గ్రామాల్లో యోగ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి హాజరై మాట్లాడారు. యోగాతో శారీరక,మానసిక ఉల్లాసం, శరీర దఢత్వం ఏర్పడుతుందన్నారు. యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొనె శ్రీనివాసరావు, ఎంపిటిసి సభ్యుడు ప్రకాష్ రావు,పంచాయతీ కార్యదర్శులు రాజు,నరేశ్,నాయకులు రాజు నాయక్, లింగన్నపేట శ్రీదర్, రాజన్న పాల్గొన్నారు.

యోగాతో వ్యక్తిత్వ వికాసం : ఏజీఎం

కోల్‌బెల్ట్ : యోగాతో శారీరక, మానసిక , వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని భూపాలపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలో అజ్మీర తుకారం డీజీఎం (పర్సనల్) అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణి సీ అండ్ ఎండి బలరాంనాయక్ సింగరేణి వ్యాప్తంగా యోగాను ఆచరించడానికి ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నారని, దానిలో భాగంగా ఈ సంవత్సరం 'నాకోసం, సమాజం కోసం' అనే నినాదంతో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు.2016లో సింగరేణి వ్యాప్తంగా 60 వేల మందితో యోగ డేని నిర్వహించి లిమ్కా బుక్ ఆఫ్‌వరల్డ్ రికార్డు సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. 2019లో 1,27,437 మందితో సింగరేణి వ్యాప్తంగా సామూహిక యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. యోగాతోపాటు మంచి ఆహారపలవాట్లు ఆరోగ్యం పెంపొందించుకోవడానికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం ఎస్.జోతి , ఫైనాన్స్ మేనేజర్ సీజే సురేఖ, డీజీఎం(సివిల్) రవికుమార్, ఉన్నత అధికారులు, జీఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.









సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని విరమించుకోవాలి

నవతెలంగాణ-కోల్ బెల్ట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వయంప్రతిపత్తి గల సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యాన్ని విరమించుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కొమురయ్య భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం సింగరేణి బ్లాకులను వేలం వేయడాన్ని వెంటనే రద్దు చేయాలని, విభజన హామీల్లో భాగంగా బిజెపి ప్రభుత్వం సింగరేణికి సహకరిస్తానని చెప్పడం జరిగిందని , బయ్యారం ఉక్కు పరిశ్రమ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని చెప్పినా, బ య్యారం ఉక్కు పరిశ్రమ ఫీజుబులిటీ లేదని చెప్పడం జరిగిందని అన్నారు. తెలంగాణలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణికి ఆర్థికంగా సహకరించకుండా సంస్థను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా సింగరేణి ఖర్చుపెట్టుకొని టేక్ ఓవర్ చేస్తున్న బ్లాకులను సింగరేణికే ఇవ్వాలని, అదేవిధంగా శ్రావణపల్లి బ్లాక్ ను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. నూతన గనుల అనుమతులన్నీ కేంద్ర ప్రభుత్వం వద్దనే ఉన్నాయని వాటిని అనుమతించాలని కోరారు. శ్రావణపల్లి, మణుగూరు ఓసి టు బ్లాకులు సింగరేణికి రాకపోతే 2030లో సింగరేణి అక్కడ మూతపడే ప్రమాదం ఉందని, తద్వారా అక్కడ పనిచేసే వేలాది కార్మికులు రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి వేలం టెండర్ల అంశాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకొని, సంస్థను కాపాడాలని , మొండి వైఖరి ప్రదర్శిస్తే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని డిపార్ట్మెంట్, గనులపై ధర్నాలు నిర్వహించి పెద్దఎత్తున నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఇంటింటి సర్వేను త్వరగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-గణపురం



మిషన్ భగీరథ ఇంటింటి సర్వే ప్రక్రియను ఆదివారం వరకు పూర్తి చేయా లని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్ర వారం మండల కేంద్రంలోని ఐబి కాలనీలో మిషన్ భగీరథ ఇంటింటి సర్వే ప్రక్రి యను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో 11472 ఇళ్ళు సర్వేచేయాల్సి ఉందని, ఇప్పటిబ్వరకు 9012 ఇళ్ళు సర్వే ప్రక్రి య పూర్తి చేశామని, మిగిలిన1460 ఇళ్ల సర్వే ప్రక్రియ నిష్పక్షపాతంగా, పక డ్బందీగా పూర్తిచేసి మిషన్ భగీరథ పోర్టల్ లో ఆదివారం వరకు అప్లోడ్ చేయా లని ఆయన ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

గణపురం మత్స్య సంఘం చైర్మన్ ఎన్నికలో కుదరని ఏకాభిప్రాయం

- 9 మంది డైరెక్టర్‌లు ఉన్నా చైర్మన్ ఎన్నిక వాయిదా వేసిన డిసిఓ
- కాంగ్రెస్ అధిష్టానం ప్రతిపాదించిన సభ్యుడిని వ్యతిరేకించిన డైరెక్టర్లు
- చైర్మన్ ఎన్నికకు నామినేషన్ వేస్తే తిరస్కరించిన డిసిఓ
- అర్థాంతరంగా వెళ్లిన డిసిఓ శైలజ
- చైర్మన్ ఎన్నిక చేపట్టడం లేదని డిసిఓపై డైరెక్టర్ల ఆగ్రహం





నవతెలంగాణ-గణపురం

గణపురం మత్స్య సంఘం చైర్మన్ ఎన్నికల్లో అనిశ్చితి ఏర్పడి వాయిదా పడ్డాయి. శుక్రవారం గణపురం మండల కేంద్రంలోని రైతు వేదికలో చైర్మన్ ఎన్నిక నిర్వహించేందుకు జిల్లా డిసిఓ శైలజ హాజరయ్యారు. డిసిఓ శైలజ ఆధ్వర్యంలో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాల్సి ఉంది. మధ్యాహ్నం 12 గంటలకు మత్స్య సంఘం తొమ్మిది మంది డైరెక్టర్లు చైర్మన్ ఎన్నికకు హాజరయ్యారు. ఆ తర్వాత ఎన్నిక కోసం నామినేషన్ వేయాలని డిసిఓ సూచించింది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బుద్దారంకు చెందిన మల్లవేణి ఉప్పలయ్యను చైర్మన్ చేయాలని ప్రతిపాదించింది. దీంతో ఎన్నికలలో పాల్గొన్న మిగతా డైరెక్టర్లు అందరు ఒక్క సారిగా ఉప్పలయ్యను చైర్మన్‌గా వద్దంటూ వ్యతిరేకించడంతో చైర్మన్ ఎన్నిక రసాభాసగా మారి నామినేషన్లను ఆపారు. ఈ క్రమంలో అక్కడే తిష్ట వేసిన కొంతమంది రాజకీయ నాయకులు చైర్మన్ ఎన్నికలో జోక్యం చేసుకోవడంతో సుమారు 2గంటల పాటు చైర్మన్ ఎన్నిక డైలమాలో పడింది. చైర్మన్ ఎన్నికల పాల్గొన్న డైరెక్టర్లకు సంబంధిత రాజకీయ నాయకులు పదేపదే ఫోన్లు చేయడం వారిని బయటికి పిలిచి మాట్లాడమంటివి చేయడం వలన కథఅడ్డంగా నిలిచిపోయింది. అంతేకాక బుద్దారం గ్రామానికి చెందిన నిరక్షరాసుడైన ఉప్పలయ్యకు చైర్మన్ ఎందుకు ఇస్తున్నారని మిగతా డైరెక్టర్లు బాహాటంగా వ్యతిరేకిస్తూ సొంత పార్టీ డైరెక్టర్లు ఆరోపణలు చేయడం జరిగింది. ఇదిలా ఉంటే తాము చైర్మన్ ఎన్నిక ల్లో పాల్గొంటామని మిగతా డైరెక్టర్లు చైర్మన్ ఎన్నికకు నామినేషన్ వేస్తామని చెప్పిన నామినేషన్ పత్రాలను జిల్లా ఎన్నికల అధికారి తిరస్కరించడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం డిసివో శైలజ చైర్మన్ ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు చెప్పకుండా బయటికి వెళ్లిపోయింది ఈ క్రమంలో మిగతా డైరెక్టర్లందరూ డిసిఓ శైలజ తీరును నిరసిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చైర్మన్ ఎన్నికలకు సరైన కోరం ఉండగా ఎన్నిక ఎందుకు నిర్వహించడం లేదంటూ డిసిఓ శైలజ ను నిలదీశారు.

చైర్మన్ ఎన్నిక వాయిదా వేయడం అన్యాయం. ...

మత్స్య సంఘం ఎన్నికల్లో చైర్మన్ ఎన్నిక కోరం ఉన్నప్పటికీ వాయిదా వేయడం అన్యాయమని సంఘ డైరెక్టర్లు ఈ సందర్భంగా వాపోయారు. అధిష్టానం సూచించిన వ్యక్తికి చైర్మన్ పదవి గనుక బలవంతంగా కట్టబెడితే తాము డైరెక్టర్ పదవులకు రాజీనామా చేస్తామని విలేకరులతో వారు పేర్కొన్నారు.

ఉప్పలయ్యను వ్యతిరేకించిన డైరెక్టర్లు ...

కాంగ్రెస్ అధిష్టానం మత్స్య సంఘం చైర్మన్ ఎన్నికల్లో ఉప్పల కు చైర్మన్ పదవి ఇవ్వాలని సూచించింది. దీంతో ఎన్నికల్లో గెలుపొందిన మిగతా డైరెక్టర్ లందరూ ఉప్పలయ్యకు చైర్మన్ పదవి ఇవ్వద్దంటూ మునిగాల రమేష్ కు ఇవ్వాలని బాహటంగా పేర్కొన్నారు. ఈ క్రమంలోనే పార్టీ అధిష్టానం సంఘ డైరెక్టర్ల మధ్య కొంత సేపు మాటల యుద్ధం మొదలైంది.

చైర్మన్ ఎన్నికల్లో కొంపముంచిన సెల్ ఫోన్లు....

మత్స్య సంఘం చైర్మన్ ఎన్నికల్లో డైరెక్టర్లు అందరూ సెల్ ఫోన్లతో వెళ్లారు. ఈ క్రమంలో చైర్మన్ గా నామినేషన్ వేసేందుకు ఉప్పలయ్యకు అధిష్టానం సిగ్నల్ ఇచ్చింది. దీంతో మిగతా డైరెక్టర్లు అందరూ వెంటనే ఫోన్లు చేసి ఉప్పలయ్యకు చైర్మన్ పదవి ఇస్తే తాము మద్దతు ఇవ్వమంటూ ఒక్కసారిగాసెల్ ఫోన్ల ద్వారా చెప్పేశారు. అనంతరం అక్కడే తిష్ట వేసిన రాజకీయ నాయకుల రంగ ప్రవేశంతో గంటకు పైగా మంతనాలు నిర్వహించిన సమస్య కొలిక్కి రాలేదు. చైర్మన్ ఎన్నిక సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి సెల్ఫోన్ లేకుండా కేవలం డైరెక్టర్లతో డైరెక్టర్ మాత్రమే చైర్మన్ ఎన్నిక నిర్వహించితే బాగుండేదని పలువురు పేర్కొంటున్నారు.

మత్స్య సంఘం ఎన్నికల్లో బయటపడుతున్న విభేదాలు

గణపురం మత్స్య సంఘం ఎన్నికలు నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి విభేదాలు బయటపడుతున్నాయి. ఒకపక్క ఎమ్మెల్యే జీఎస్ఆర్ సొంత మండలం అయినందున మత్స్య సంఘం ఎన్నికలు ఏకగ్రీవం చేసేందుకు ప్రయత్నం చేశారు. నామినేషన్ల విత్‌డ్రా రోజున డ్రామాకు తెర లేపారు. నామినేషన్లు వేసిన 42 మందిలో కొంతమంది విత్ డ్రా చేసినప్పటికీ 9 మంది డైరెక్టర్లకు 12 మంది పోటీలో ఉన్నారు. దీంతో ఏకగ్రీవ ఎన్నికకు బెడిసి కొట్టింది. మత్స్యశాఖ ఎన్నికల్లో 9మంది డైరెక్టర్లు కాంగ్రెస్ పానల్ గా గెలవడం జరిగింది. అయినప్పటికీ చైర్మన్ ఎన్నికల్లో మాత్రం మరింత వర్గ విభేదాలు బయటపడ్డాయి.

మత్స్య సంఘంలో ముదురుతున్న వర్గ విభేదాలు

మత్స్య సంఘం ఎన్నికలు మొదలైన నాటినుండి వర్గ విభేదాలు మొదలయ్యాయి. పేరుకే అంతా కాంగ్రెస్ అని చెప్పుకుంటున్న సభ్యులు మాత్రం వర్గ విభేదాలతో ఉంటున్నారు. ఏకగ్రీవం అయ్యే ఛాన్స్ ఉన్నప్పటికీ కొంతమంది కావాలనే ఎన్నికలు జరిగేలా చేశారు. ఎన్నిక జరిగిన తర్వాత చైర్మన్ ఎన్నికల్లో మరింత వర్గ విభేదాలు బయటపడటం వలన చైర్మన్ ఎన్నిక అర్ధాంతరంగా వాయిదా పడింది.

డీలక్స్ బస్సు ఎక్కండి.. బహుమతి పొందండి: డిపో మేనేజర్

నవతెలంగాణ-తొర్రూరు



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమమే పరమావధిగా మహిళలకు ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం సంతోషాన్ని మరువకముందే మహిళలకు టి ఎస్ ఆర్టీసీ మరో తీపి కబుర్ ను ప్రకటించిందని తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు తొర్రూర్ నుండి ఉప్పల్ కు, ఉప్పల్ నుండి తొర్రూర్ కు వెళ్లే డీలక్స్ బస్సులో ప్రయాణించే మహిళా ప్రయాణికులు తమ టికెటు వెనకాల మీ పేరు, ఊరు, సెల్ నెంబర్ నమోదు చేసి మీకు టికెట్ ఇచ్చిన డ్రైవర్ వెనక బాగాన అమర్చిన గిఫ్ట్ బాక్స్ నందు వేయాలని తెలిపారు. ప్రతీ 15 రోజులకు ఒకసారి డ్రా తీసి ముగ్గురు మహిళా మణులను విజేతలుగా ప్రకటించి విలువైన బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిరంతరం డీలక్స్ బస్సుల్లో క్షేమంగా ప్రయాణించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని మహిళా ప్రయాణికులను మేనేజర్ పద్మావతి కోరారు.

సీపీఎం సినియర్ నాయకులు వీరయ్య మృతి

నవతెలంగాణ-గార్ల



మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన సిపిఎం సినియర్ నాయకులు దొడ్ల వీరయ్య (58) శుక్రవారం తెల్లవారుజామున మతి చెందారు.వీరయ్య మతదేహంపై సినియర్ నాయకులు భట్టు లక్ష్మయ్య ఎర్రజెండాను కప్పి, ప పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.బుద్దారం గ్రామ పంచాయతీలో సిపిఎం పార్టీ ఎదుగుదలకు ఎన్నో ఆటంకాలు, నిర్బంధాలను ఎదుర్కొని, కేసు లు నమోదు అవుతున్న భయపడకుండా పార్టీ అభివద్ధి కి కష్ట చేసిన వారిలో వీరయ్య ఒకరు.వీరయ్య మరణం పార్టీ కి తీరని లోటు అని వారి కుటుంబ సభ్యులకు సిపిఎం పార్టీ శ్రేణులు సంతాప సానుభూతిని తెలిపారు. వీరయ్య కు భార్య,పిల్లలు ఉన్నారు. నివాళులు అర్పించిన వారి లో సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, వి.వెంకటేశ్వర్లు, భాగం లోకేశ్వరావు, వి.మోహన్, వశ్యా ఈ.రాము, తదితరులు ఉన్నారు.

డీఈవో రామారావును సస్పెండ్ చేయాలి: ఎస్ఎఫ్ఐ

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-మహబూబాబాద్

లిప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలకు అనూకులంగా వ్యవహరిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు పైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ అద్వైత్ సింగ్ కి వినతిపత్రం అందజేసినారు.. ఈ సందర్భంగా మట్లడుతూ జిల్లాలో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలోనూ మీద ఎన్ని సార్లు కాంప్లెట్ ఇచ్చిన కనీసం స్పందన లేదన్నారు..ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలో యదేచ్ఛేధంగా అతిక్రమించిన డీఈవో చర్యలు తీసుకోవడం లేదన్నారు..మహర్షి, ఏకశిల లాంటి విద్యా సంస్థలు డీఈవోకు చెప్పుకున్న ఏం భయం లేదు మాకు అందరి సపోర్టు ఉందని చెబుతున్నారన్నారు...ఈ జిల్లాలో విద్యా వ్యవస్థ కుంటిపడి పోయిందన్నారు..జిల్లాలో ప్రభుత్వం పాఠశాలల సమస్యలు వివరిస్తే నిర్లక్ష్యంగా సమాధానా చెబుతూ పట్టించుకోవడం లేద న్నారు..డీఈవోపైన చర్యలు తీసుకోక పోతే జిల్లాలో ఉన్న అన్ని సంఘాలను కలుపుకొని దీక్షలు చేస్తామని హెచ్చారించారు. ఈకార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్, గందసిరి జ్యోతి బసు, బానోత్ సింహాద్రి, నాయకులు గుండ్ల రాకేష్, వీరెందర్, మహేష్,నవీన్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్



నవతెలంగాణ-మహబూబాబాద్

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం సమీకత కలెక్టరేట్ భవన సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం.డేవిడ్ తో కలిసి వైద్యాధికారులతో, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ, మున్సిపల్, విద్యాశాఖ, సంక్షేమ శాఖ,సంక్షేమ హాస్టళ్ల అధికారులు సమన్వయం చేసుకుంటూ సీజనల్ వ్యాధులను అరికట్టాలని సూచించారు. పారిశుధ్య నిర్వాహణ పనులను సక్రమంగా చేపట్టి ప్రజలు డెంగీ, మలేరియా, చికున్‌గున్యా లాంటి వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. డ్రెయినేజీలు ఎప్పటికప్పుడు శుభ్ర పరచాలన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎప్పటికప్పుడు నీటి ట్యాంకులను శుభ్ర పరిచి క్లోరినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని సూచించారు. నీరు నిలువ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిలువ ఉండే చోట ఆయిల్ బాల్స్ వేయాలని, దోమలు రాకుండా ఫాగింగ్ చేయాలని తెలిపారు. వారానికి రెండు రోజులు అనగా డ్రై డే పాటించాలని అన్నారు.వర్షాకాలంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటివి పూర్తి నియంత్రణలో ఉండేలా చూసుకోవాలని ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత లోపించడం, దోమలు, ఈగలు వ్యాప్తిచెందడం కారణంగా వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉందని కావున దీన్ని దష్టిలో ఉంచుకొని పారిశుధ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండడం వల్ల దోమలు, ఈగలు వద్ధి చెంది అంటు వ్యాధులకు కారణమవుతాయని అలా జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో చర్చించుకున్న అంశాలన్నీ ఆచరణలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ముఖ్యంగా గ్రామాల్లో పంచాయతీ రాజ్, అంగన్ వాడీ,ఆశ,స్వయం సహాయక సంఘాల తో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పట్టణాల్లో మునిసిపల్ సిబ్బంది తో సమన్వయం చేసుకొని వార్డులలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, పాటశాలలో, కాలేజి, హాస్టళ్ళలో పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రోగ్రాం అధికారులు సందర్శన ప్రణాళికలు రూపొందించుకొని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రోజు వారీగా యాక్షన్ ప్లాన్ నివేదికలు రూపొందించి అందజేయాలని అన్నారు. ఈసమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయి, డిప్యూటీ సి.ఈ.ఓ నర్మద, డి.డి. ట్రైబల్ వెల్ఫేర్ ఎర్రయ్య, సంక్షేమ అధికారి వరలక్ష్మి, డి.పి.ఓ హరిప్రసాద్, ఎస్.సి, మైనారిటీ శాఖల అధికారులు బాలరాజు,శ్రీనివాసరావు, డి.ఈ.ఓ రామారావు, మిషన్ భగీరథ ఈ.ఈ. ఎం.కిషన్ రెడ్డి,అడిషనల్ డి.ఆర్.డి.ఎ. శాంతి కుమారి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ అంబరీష్, మహబూబాబాద్,తొర్రూరు మునిసిపల్ కమిషనర్లు నరేందర్, నరేష్ రెడ్డి, రంజిత్, ప్రోగ్రాం అధికారులు బిందు శ్రీ, డాక్టర్ సుధీర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, హెల్త్ ఎద్యుకేటర్లు కె.వి.రాజు, పురుషోత్తం, డి.డి.ఎం రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను సందర్శించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు



నవతెలంగాణ-గూడూరు

గూడూరు పర్యటనలు భాగంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ శుక్రవారం ఉదయం మండలంలోని దామరవంచ గ్రామంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల జూనియర్ గురుకుల పాఠశాలను సందర్శించారు సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నీలం ముత్తయ్య విద్యార్థులతో ఘన స్వాగతం పలికారు పాఠశాల ఆవరణంలో మొక్కను నాటారు పాఠశాలలోని అన్ని గదులను, వంట గదులను, క్షుణ్ణంగా పరిశీలించారు తదుపరి పాఠశాల వివరాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు సమస్యలను జాతీయ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ దష్టికి తీసుకువెళ్లారు వచ్చేయడాది పాఠశాలలో ఎవరు ప్రథమ స్థానంలో ఉన్న వారికి 25 వేల చొప్పున అందజేస్తానని హామీ ఇచ్చారు తదుపరి పాఠశాల పలు సమస్యలు పరిష్కరించేందుకు కషి చేస్తానని హామీ ఇచ్చారు విద్యాభివద్ధి కోసం ప్రతి ఉపాధ్యాయుడు కషి చేయాలని అన్నారు వెనుకబడిన తరగతుల విద్యార్థుల అభివద్ధికి కీలక పాత్ర పోషించాలన్నారు ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఆర్ సి ఓ రాజ్యలక్ష్మి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు

కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో సందర్శన..

పర్యటనలు భాగంగా మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సందర్శించారు పాఠశాల విద్యార్థులచే ఘన స్వాగతం పలికారు తదుపరి పాఠశాల ఆవరణంలో పరిశీలించారు పాఠశాల ఆవరణంలో మొక్కను నాటారు మొదటిసారిగా కస్తూరిబా గాంధీ పాఠశాలకు వచ్చిన సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత. సిబ్బందితో కలిసి హుస్సేన్ నాయక్ ను శాలువాతో సత్కరించారు తదుపరి పాఠశాల లోని సమస్యలను తెలుసుకున్నారు ఆర్ఓ ప్లాంట్ ను వెంటనే రిపేర్ చేయిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వీరస్వామి, ఎంఈఓ శ్రీదేవి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలు అమలుకు పూనుకోవాలి

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్



కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకుపై ఉద్యమాలకు సిద్ధం కావాలని, రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య కోరారు. శుక్రవారం స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్లో జరిగిన పార్టీ జిల్లా విస్తత సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిందని గతం కంటే ప్రజాదరణ తగ్గిందని, సీట్లు తగ్గాయని, తగ్గడానికి కారణాలు బిజెపి ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలు అని ఆయన అన్నారు. జిఎస్టి, పెద్ద నోట్ల రద్దు, రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాల వల్ల దేశంలో బిజెపికి ప్రజల్లో బలం తగ్గిందని 400 సీట్లు వస్తాయనుకున్న బిజెపికి 240 మాత్రమే వచ్చాయని, తన ఎన్డీఏ కూటమి కలుపుకుంటే 292 సీట్లు వచ్చాయని, ఆయన రాజ్యాంగాన్ని మార్చడానికి పూనుకున్న మోడీ ప్రభుత్వం వ్యతిరేకంగా ప్రజలు తగిన విధంగా తీర్పు ఇచ్చారని నాగయ్య తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని వంద రోజులు పూర్తి అవుతున్న ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం తగిన విధంగా లేదని రైతులకు రుణమాఫీ అమలు చేయలేదని నాట్ల సీజన్ కాబట్టి రుణమాఫీని వెంటనే అమలు చేయాలని కోరారు. పెన్షన్లను కూడా పెంచలేదని వాటిని వెంటనే పెంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఇతర హామీలు వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, అల్వాల వీరయ్య, శెట్టి వెంకన్న, ఆకుల రాజు, గునగంటి రాజన్న, మండ రాజన్న, సమ్మెట రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం: షీ టీం ఎస్సై

నవతెలంగాణ-మహబూబాబాద్



మహిళల భద్రత షీ టీమ్స్ లక్ష్యం అని షీ టీం మహబూబాబాద్ ఎస్సై సునంద అన్నారు , శుక్రవారం మహబూబాబాద్ జిల్లా ఈదుల పూసపల్లి గ్రామంలో మండల పరిషత్ ఉన్నత పాఠశా లలో అవగాహన కార్యక్రమంలో షీ టీం ఎస్సైసునంద మాట్లాడారు విద్యార్థులందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని, అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి లింకులను ప్రెస్ చేయవద్దని తెలిపారు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని, దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100,షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935, 7901142009 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని తెలిపారు.. ఈ ప్రోగ్రాం లో స్కూల్ యాజమాన్యం హెచ్ఎం.వీరయ్య, సెక్రటరీ కామేశ్వరరావు, సీనియర్ ఉపాధ్యాయురాలు స్వరూపరాణి షీ టీం సిబ్బంది ఆనందం , అరుణ సిబ్బంది సుప్రజ, భరోస సెంటర్ సిబ్బంది జ్యోత్స్న, రేణుక మరియు మహబూబాబాద్ రూరల్ పిఎస్ బ్లూ కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు

గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి

నవతెలంగాణ -ఇనుగుర్తి

మండలంలోని పెద్ద తండాలోని మండల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చిన్న ముప్పారం గ్రామానికి చెందిన కదిరే నరేష్(40) గురువారం రాత్రి హైదరాబాదులోని ఓ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందారు. తనకు భార్య శీరిషతో పాటు కుమారుడు అగస్త్యానందన్(11), కూతురు అద్విత (8)ఉన్నారు.

ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ- మహబూబాబాద్

10 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని గిరిజన భవన్, తొర్రూరు పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల /కళాశాల (బాలికలు) లో జిల్లా ఆయుష్, యువజన క్రీడల శాఖ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ మరియు మహిళా సాధికారత ఇంచార్జి డాక్టర్ నిరంజని జకోటియా ఆధ్వర్యంలో, పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ జయశ్రీ అధ్యక్షతన తొర్రూరు మున్సిపల్ ఛైర్పర్సన్ రామచంద్రయ్య ముఖ్య అతిథిగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ట్రైనర్ మురళీకష్ణ విద్యార్థినిలచేత యోగాసనాలు వేయించి యోగప్రదర్శన చేయించారు ఈకార్యక్రమంలో డాక్టర్లు సూర్యం, యశస్విని, రజిత సిబ్బంది జ్యోతి, మమత, వసుందర, సార, ఫిర్దోస్,పెద్దముప్పారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజేందర్, మరిపెడ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూజిత, తొర్రూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నందన, ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ విమల, పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ జయశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ షీలాబేగం, పీడీ నాగమోహిని, వైస్ ఛైర్పర్సన్ సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్యామ్ సుందర్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ సునీతజైసింగ్, పాల్గొన్నారు.

యోగా తో ఆరోగ్యం పదిలం: డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతి భాయి

యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ కళావతి భాయి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మహబూబాబాద్ కార్యాలయంలో శుక్రవారం "అంతర్జాతీయ యోగా దినోత్సవం" సందర్భంగా పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి మాట్లాడారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ అంబరీష్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తొర్రూరు:

ఆధునిక సమాజపు పోకడలకు లొంగిపోయి, అనారోగ్యంతో కునారిల్లుతున్న మనిషికి యోగా ప్రకతిసిద్ధమైన శక్తిని అందిస్తుందని తొర్రూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల (ఆయుష్) సీనియర్ మెడికల్ ఆఫీసర్ నిరంజని జకోటియా అన్నారు. శుక్రవారం స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో జిల్లా ఆయుష్, యువజన క్రీడల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ జయ శ్రీ అధ్యక్షతన అంతర్జాతీయ యోగా దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ ఛైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు, మరిపెడ, పెద్ద ముప్పారం మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ నందన, డాక్టర్ పూజిత, డాక్టర్ విజయేందర్, వైస్ ఛైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు జయసింగ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర:

నిత్య యోగా సాధనతో ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎంఎస్ఓ బుధారపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, అంజయ్య, తఖీ పాషా, గౌరీ శంకర్, శ్రీధర్, సత్యం, సారయ్య, రమేష్, ప్రభాకర్ సువర్ణ, కరుణ, హైమ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం:

యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలో బయ్యారం, గార్ల పోలిసుల అధ్వర్యంలో యోగడే సందర్భంగా బయ్యారం పోలీస్ స్టేషన్ లో యోగ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గార్ల, బయ్యారం సిబ్బందితో పాటు గార్ల ఎస్ఐ జీనత్, బయ్యారం ఎస్ఐ మౌలానా పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో. కొమ్ము రాజేందర్ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, నరసింహారెడ్డి, కుమార స్వామి, కష్ణవేణి, యాదగిరి, శ్రీనివాస్ సదయ్య, సురేష్, చందర్, శ్రీవిద్య సత్యనారాయణ, శ్రీనివాస్, నిజామియా తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి:

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని డాక్టర్ .సురేష్, హెచ్ ఈ ఓ బిక్షపతి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డాక్టర్. సురేష్ స్టాఫ్ నర్స్ సంధ్య, ఏఎన్ఎం కవిత, అల్లిక, ఎల్ టీ వెంకన్న, ఎమ్మెల్ హెచ్ పి.ప్రవీణ్, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, పింగిలి శ్రీనివాస్, తమ్మడపల్లి కుమార్, చిన్నాల కట్టయ్య, పప్పుల వెంకన్న, బేతమల్ల చంద్రయ్య, గండు నాగన్న, గాడుదుల లింగన్న, బిక్షం, సలీం, కష్ణ, ప్రభాకర్ రెడ్డి,ఆశాలు శ్రీలత,మంజుల,రాధ పి హెచ్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ:

మరిపెడ విలేజిలో ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం అంతర్జాతీయ యోగ ఆసనాలు దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి హరి నాయక్, అధ్యాపక బందం తోపాటు పల్లె దవఖాన ఎమ్ ఎల్ హెచ్ ఎం , ఏ ఏ ఎం సాయి శ్రీ,ఏఎన్ఎం లు ఎల్ చంద్రకళ, జి నాగమణి, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

నెల్లికుదురు:

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మరియు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రవి తెలిపారు శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులచే యోగా కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈకార్యక్రమంలో వెంకటరెడ్డి, భాస్కర్, సిహెచ్.శ్రీనివాస్, ధర్గయ్య, మధు,ఐలయ్య పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల కళాశాల లో..

విద్యార్థులచే ఘనంగా యోగా దినోత్సవం చేయించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆసనాలు : తాడాసన్ త్రికోనా సన్ వీరభద్రసనం అర్ధ గటి చక్రాసన ప్రాణాయామంలో బస్త్రిక కాపాల బాతి అగ్ని సారక క్రియ భాహ్య ప్రాణాయామం ధ్యానం చేయడం జరిగింది. ఈ ఆసనాలు పి ఇ టి సోమన్న , నరేష్ సార్, బాలాజీ లు చేయించారు విరితోపాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రభుత్వం తీసుకున్న భూమికి బదులుగా భూమిని కేటాయించాలి




నవతెలంగాణ-మరిపెడ

పల్లె ప్రకతి వనం కోసం తమ నుండి సేద్యం చేస్తున్న భూమిని తీసుకున్న ప్రభుత్వం మరోచోట భూమిని వెంటనే కేటాయించాలని భూమిని కోల్పోయిన రైతులు డిమాండ్ చేశారు.శుక్రవారం మండలంలోని బూరహాన్ పురం గ్రామ శివారులోని పల్లె ప్రకతి వనం ఎదుట వారు విలేకరులతో మాట్లాడుతూ తాము గత నలభై ఐదు సంవత్సరాలుగా గ్రామ శివారులో సాగు చేసుకుంటున్న ఇనాము భూమికి 2007వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని తెలిపారు.అయితే 2020వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం బహత్ పల్లె ప్రకతి వనం ఏర్పాటు చేసేందుకు భూమా లింగయ్య, భూమా సాలయ్యలకు చెందిన 161/7 సర్వే నంబర్ లోని ఎకరం పది గుంటల వ్యవసాయ భూమిని తీసుకుందని తెలిపారు.అందుకు బదులుగా వేరే చోట తమకు భూమిని ఇస్తామని రెవెన్యూ అధికారులు ఆనాడే హామీ ఇచ్చారని చెప్పారు.కానీ ఇప్పటి వరకు తమకు భూమిని కేటాయించకుండా ప్రభుత్వ అధికారులు తాత్సారం చేస్తున్నారని వాపోయారు. పలుమార్లు మరిపెడ తహసీల్దార్ కార్యాలయంలో మొరపెట్టుకున్నా గానీ రేపు,మాపంటూ అధికారులు దాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సదరు భూమి పైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న తమకు వేరే జీవనాధారం లేదని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే తమకు భూమిని కేటాయించాలని వేడుకున్నారు.భూమా వీరయ్య,కోట శ్యామ్ సుందర్ రెడ్డి,పెరుమాళ్ల వీరబాబు, పాల వెంకన్న బాల ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-గూడూరు

స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లో ప్రమోషన్ తీసుకున్న ఉపాధ్యాయులకు ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో ఏహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఈసం సురేందర్రావు, గూడూర్ బాయ్స్ ఒలంపిక్ అసోసియేషన్ గూడూరు మండల అధ్యక్షులు రేగ పాపయ్య. ఏ హెచ్ ఎస్ సీతానగరం పీజీ హెచ్ఎం పి గంగు నాయక్. కుంజ సురేందర్ హెచ్ డబ్ల్యు ఓ. ఫిజికల్ డైరెక్టర్ లు రేగ రమేష్ . తురుస వెంకటేశ్వరరావు . లక్ష్మి .దేవేందర్. పదోన్నతులు పొందిన జి వెంకటేశ్వర్లు, భిక్షపతి, పుష్పలీల. రాణి, మాధవి లు పాల్గొన్నారు



ఆరోగ్యంగా ఉండాలంటే ఆల్బెండ జోల్ మాత్రలు వాడాలి: ఎంపీపీ

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రతి విద్యార్థి శరీరకంగా మానసికంగా ఎదిగి ఆరోగ్యంగా ఉండాలంటే తప్పకుండా ఆల్బెండజల్ మాత్రలు విద్యార్థులు తప్పకుండా వాడాలని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి అన్నారు మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలో విద్యార్థులకు శుక్రవారం అల్బెండజల్ మాత్రలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందించే ఈ మాత్రలను వైద్య సిబ్బంది ఆయా పాఠశాల ఉపాధ్యాయ బందంతో కలిసి ఆయా పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఈ ఆల్బెండజల్ మాత్రలను వేయించేందుకు కషి చేయాలని అన్నారు ఈ మాత్రలు వేసుకుంటే నూళీపురుగులు వెళ్లిపోయి ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండి ఎదుగుదల తో ముందుకు వెళ్లి చదువు పట్ల ఏకాగ్రతతో పొంది ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉందని అన్నారు కావున ప్రతి ఒక్కరు చొరవ చూపాలని తెలిపారు అనంతరం సబ్ సెంటర్ లో పల్లె దావకాన డాక్టర్ లక్ష్మీప్రసన్న ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని ఆ గ్రామ మాజీ సర్పంచ్ వెలిశాల లక్ష్మితో కలిసి ఘనంగా నిర్వహించారు వివిధ రకాల యోగాలను వేసి గ్రామస్తులకు యోగాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పల్లె దావకాన డాక్టర్ లక్ష్మీప్రసన్న ఆ గ్రామ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మంగతాయి మరియు సంపత్ రావు ఆ గ్రామ ఏఎన్ఎం రజిత ఆశా వర్కర్లు రాధిక శోభ తదితరులు పాల్గొన్నారు

23న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ- కేసముద్రం రూరల్:

29 కార్మిక చట్టాలను రద్దుచేసిన మోడీ ప్రభుత్వం 2019లో నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చిందని కార్మికులకు అత్యంత ప్రమాద కరమైనవని నాలుగు లేబర్ కోడు లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులు కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు,సమ్మెలు నిర్వహించాయని అయినప్పటికీ మోడీ ప్రభుత్వం మొండిగా బిల్లు పాస్ చేసిందని 4 లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా రాష్ట్రాల గొంతు విప్పాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక ప్రయోజనాల రీత్యా నాలుగు లేబర్ కోడులను రాష్ట్రంలో అమలు చేయబోమని ప్రకటించాలని, నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీలో తీర్మాణం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య తెలంగాణ హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ కేసముద్రం పట్టణ కార్యదర్శి బండిరాజు డిమాండ్ చేశారు. లేబర్ కోడులను రాష్ట్రంలో అమలు చేయవద్దని డిమాండ్ చేస్తూ 23న మహబూబాబాద్ లో జరిగే ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు ఎస్ కే జిలాని, సకినాల ఐలయ్య, డి రాజు, లేత ఆకుల రాంరెడ్డి, నానబాల దూడయ్య, ఊదరి వీరయ్య, జంగాల మల్లయ్య, కోడి వెంకటేష్, కనికల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

విదేశాల్లో ఉద్యోగావకాశాలు

నవతెలంగాణ-మహబూబాబాద్

హెూటల్ మేనేజ్ మెంట్ లో డిప్లొమా లేదా డిగ్రీ లేదా హెూటల్ పరిశ్రమలో ఫుడ్అండ్ బెవేరేజేస్ సర్విస్ చేసి అనుభవం కల్గి ఉండి 22 నుండి 27 సంవత్సరాల వయసు, పాస్ పోర్ట్ ఉన్న అభ్యర్థులకు తెలంగాణా ప్రభుత్వ రంగ సంస్థ యగు "లితెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీలి హైదరాబాద్" వారి ద్వారా జపాన్ లో నెలకు 1 నుండి 1.5 లక్షల వరకు ఆకర్షణీయమైన జీతం ప్యాకేజి తో ఉద్యోగ అవకాశాలున్నాయని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆర్.డి.యస్.వి. రామకష్ణ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని 8125251408 ఫోన్ నెంబర్లో సంప్రదించగలన్నారు.జపనీస్ భాషపై రెసిడెన్సియల్ శిక్షణ మరియు జపాన్ లో పని చేయడానికి అవసరమైన అదనపు వ్రుత్తి పరమైన నైపుణ్యాలు సెలెక్ట్ అయిన అభ్యర్థులకు అందించబడునని ఇట్టి అవకాశాన్ని అభ్యర్థులు వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

ఎఐఎస్‌బీ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

అఖిల భారత విద్యార్థి బ్లాక్(ఎఐఎస్‌బీ) 74వ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ ఎం రోహిత్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో ఏఐఎస్బి వార్షికోత్సవాల పోస్టర్స్ ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. 1951లో పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఏఐఎస్బి ఏర్పడన నాటి నుంచి సుభాష్ చంద్రబోస్ ఆశయాల సాధనకు ఉద్యమిస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ విద్యా సంస్థల యూనివర్సిటీల పరిరక్షణకు, విద్య కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా 74వ వార్షికోత్సవాలను ఈనెల 25న సంఘం శ్రేణులు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీమాన్, హర్షవర్ధన్, రాజు, రణధీర్, రవి, సాయి, తదితరులు పాల్గొన్నారు.





సీపీఐ(ఎం) నాయకులు సోమయ్య మృతి

మండల కమిటీ నివాళులు

నవతెలంగాణ- పాలకుర్తి రూరల్

మంచిప్పుల గ్రామంలో సీపీఐ(ఎం) నాయకులు కాసర్ల సోమయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. సీపీఐ(ఎం) మండల కమిటీ నాయకులు శుక్రవారం సోమయ్య మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి మాచర్ల సారయ్య మాట్లాడుతూ... మంచిప్పుల గ్రామంలో దళితులు ఇచ్చిన భూముల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దళితులకే ఇవ్వాలని పోరాడాడని గుర్తుచేశారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, పార్టీ సభ్యులు మోత్కుపల్లి భిక్షపతి, బాణాల నందు, గోగుల సోమనరసయ్య, కాకర్ల పద్మ, బాణాల రేణుక, ప్రవీణ్, పడమటింటి ఐలయ్య,యాకన్న, సోమక్క తదితరులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్, స్టేషనరీ పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని కుందారం గ్రామ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వాసవి క్లబ్ ఆఫ్ లింగాలఘనపురం, వాసవి వనితా క్లబ్ జనగామ ఆధ్వర్యంలో శుక్రవారం నోటుబుక్స్, ఎగ్జామ్ పాడ్స్, స్టేషనరీ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మండల అధ్యక్షులు దారం అశోక్, సెక్రటరీ మెతుకు అనంత రాములు, వైస్ ప్రెసిడెంట్-1 గొడిశాల శివరామ క్రిష్ణ, సభ్యులు దారం కిషోర్ హాజరై మాట్లాడారు. ఆపదలో ఆదుకోడంలో వాసవి క్లబ్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పొట్టబట్టిని భాస్కర్, తెరాల నవీన్ కుమార్, ఎం లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేను కలిసిన నాయీ బ్రాహ్మణులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన నాయీ బ్రాహ్మణులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కొలిపాక వేణు, సతీష్, ఐలయ్య, శంకర్, రాజయ్య, రమేష్, రాము, రంజిత్, వెంకటేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

నవతెలంగాణ-లింగాలగణపురం

మండల కేంద్రంలో వివేకానంద పార్కు వద్ద ఉచిత ధ్యానజ్ఞాన యోగ శిక్షణ కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభించారు. విశ్వ గురువు బ్రహ్మర్షి, యోగా మాస్టర్ వంగ రాజు, యోగా గురువు ఓద్ది మల్లేశ్వర్, యోగా మాస్టర్ ఓద్ది ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు. నేటి నుండి 21 రోజులపాటు యోగా శిక్షణ కార్యక్రం ఉంటుందన్నారు. ఆసక్తిగల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరి మల్లేశం, ఏదునూరి నాగరాజు, పల్లపు కార్తీక్, తుమ్మల రాము, జగదీశ్వరి లవకుమార్, తదితరులు పాల్గొన్నారు.

యోగాతోనే పరిపూర్ణమైన ఆరోగ్యం

బాలయేసు పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు

నవతెలంగాణ-దేవరుప్పుల

నిత్యం క్షణం తీరిక లేని ఉరుకుల పరుగుల జీవితంలో వ్యాయమంతోపాటు యోగా చేయడం వల్ల పరిపూర్ణమైన ఆరోగ్యం పొందొచ్చని బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు అన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఎన్‌సిసి ఉపాధ్యాయుడు క్రిష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రదర్ జేసురాజు విద్యార్థులకు యోగా ప్రయోజనాలను తెలిపారు. ఉపాధ్యాయులు ఖాజా,మదన్మోహన్, మహేష్, పాషా, విజయలక్ష్మి, మాధవి, అనిత, తదితరులు పాల్గొన్నారు.

యోగాను ప్రతి ఒక్కరు ఆచరించాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

అచల యోగ ఫౌండేషన్, కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ప్రాంగణాలలో అచల యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. డిజిటల్ సేవ రాపెల్లి జ్యోతి వెంకటేష్ పీఎల్ఈ పాల్గొన్నారు. ప్రతినిత్యం యోగా ఆచరించి సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. యోగా మాస్టర్ బొల్లు మల్లేష్ ను సన్మానించారు. కేజీబీవీ ప్రిన్సిపల్ ఎన్ గీత, డాక్టర్ ఆర్ సజన, జి శైలజ పీఈటీ, ఎఎన్ఎం శిరీష, మల్యాల అనురాధ ఆశా కార్యకర్త, టీచర్లు అర్చన, స్పందన, వెల్దుర్తి శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

తెలంగాణ స్ఫూర్తి ప్రధాత 'జయశంకర్'



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ స్ఫూర్తి ప్రధాత ప్రొఫెసర్ జయశంకర్ అని ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు పెరుకారి శ్రీధర్‌రావు అన్నారు. ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జయశంకర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ఖ్యాతిని ఆరు దశాబ్దాలుగా ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతుడు జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటులో కే చంద్రశేఖర రావుకు సలహాదారుగా మార్గదర్శిగా వెన్నంటే నిలిచాడని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించినట్టు తెలిపారు. జయశంకర్ జ్ఞాపకార్థం జయశంకర్ జిల్లాను ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, పశ్చిమ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, కొడకండ్ల సదాంత్, రామ్మూర్తి, పరమేష్, వరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య నివాళులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



ప్రొఫెసర్ జయశంకర్ 13వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నియోజక వర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటి కొండ రాజయ్య శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల్ని కొనసాగిద్దామని అన్నారు. తెలంగాణ ఊపిరి పోసి విద్యార్థి దశ నుంచే స్వరాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తిగా కొనియాడారు. మన నీళ్ళు, నిధులు, నియామకాలనే ప్రధాన లక్ష్యంతో నడిచిన ఉద్యమానికి తొలి అడుగు నేర్పిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ స్వరాష్ట్ర కల సాకారం అయ్యే సమయానికి లేకపోవడం దురదృష్టకరంగా భావించారు. రాష్ట్ర ప్రజల కోసం తెలంగాణలో మరో పోరాటం చేయాల్సి వస్తుందని ఆనాడే జయశంకర్ అన్నారని గుర్తు చేశారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ప్రతీ ఎకరాకు సాగునీరు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు అందాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకుల కుమార్, మాజీ సర్పంచ్ సురేష్ కుమార్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, కనకం గణేష్, మారేపల్లి ప్రసాద్ బాబు, గుండె మల్లేష్, హీరా సింగ్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు చేరువలో ప్రజాపాలన : కాంగ్రెస్

నవతెలంగాణ-పాలకుర్తి



కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన ప్రజలకు చేరువలో అందుబాటులో ఉందని బ్లాక్ కాంగ్రెస్ పాలకుర్తి అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి వ్యక్తిగత సహాయకులు దొంతి విజయేందర్ రెడ్డి పాలకుర్తి, కొడకండ్ల, దేవరపల్లి మండలాల ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సమస్యల పట్ల ఎల్‌ఓసిలతో పాటు సీఎంఆర్‌ఎఫ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమస్యలపై వినతులను స్వీకరించాలని తెలిపారు. సీఎంఆర్‌ఎఫ్ కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు ఎలాంటి సహాయాన్ని పొందలేదని మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. సమస్యల పరిష్కారంతోపాటు సంక్షేమ పథకాల అమలు కోసం, సీఎంఆర్ఎఫ్‌లు, ఎల్‌ఓసిలు ఇప్పించేందుకు ప్రజలు ఆందోళన చెందొద్దని అన్నారు. పాలకుర్తి లోనే ఝాన్సీ రెడ్డి వ్యక్తిగత సహాయకుడిని అందుబాటులో ఉంచారని తెలిపారు. ఇలాంటి సమస్య ఉన్న వినతులను పాలకుర్తి లోనే అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లిలో నెలకొన్న సీలింగ్ భూముల అక్రమ పట్టాల సమస్యపై భూబాధితులు శుక్రవారం డివిజన్ కేంద్రంలో రెవెన్యూ డివిజనల్ అధికారి డీఎస్ వెంకన్నను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈమేరకు ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేదరైతుల భూములను అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్డీఓను ఆదేశించారు. దీంతో ఆర్డీఓ డీఎస్ వెంకన్న బాధిత రైతులతో మాట్లాడి సమస్యాత్మక భూములపై విచారణ చేపట్టి, రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు చేర్యాల పోషయ్య, నీల చిన్న వెంకటయ్య, పెద్ద వెంకటయ్య, సాయమ్మ, కనకమ్మ, కాంగ్రెస్ జిల్లా నాయకులు మాలోతు రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు పోశబోయిన నరేశ్, నియోజకవర్గ సోషల్ మీడియా నాయకులు రంగు రమేష్ గౌడ్, నీల కరుణాకర్, మోతె మహేష్, మోతె ఉపేందర్, కనుకయ్య, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసికోల్లాసం : ఎంపీపీ మలహల్‌రావు







మహదేవపూర్ : మహాదేవపూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం యోగా దినోత్సవం నిర్వహించారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరికి యోగా అనేది అవసరమని అన్నారు. ఎంపీపీ రాణి బాయ్ రామారావు, జెడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు, ఉపాధి హామీ ఏపీవో కే రమేష్, ఐకెపి ఎపిఎం రవీందర్, మండల పరిషత్ కార్యాలయం, ఉపాధి హామీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

మహాదేవపూర్ మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ప్రోగ్రాం ఆఫీసర్ డి రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ యోగా డే నిర్వహించారు. అధ్యాపకులు వివిధ రకాల యోగ ఆసనాలు వేశారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ వై సరిత మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో భాగస్వామ్యం చేసుకోవాలని తెలిపారు. కళాశాల అధ్యాపకులు సదాశివ్ సమ్మయ్య, సదానందం, విజయరామారావు, శ్వేత రమాదేవి, పిన్నయ్య, పోచయ్య, నాన్ టీచింగ్ స్టాఫ్ లక్ష్మణ్ రాజయ్య పాల్గొన్నారు.

మల్హర్‌రావు :

యోగాతో శారికంగా మానశికొల్లాసనిస్తోందని మండల ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని మల్లారం,తాడిచెర్ల, వళ్లెంకుంట గ్రామాల్లో యోగ దినోత్సవం నిర్వహించారు. ఎంపిపి హాజరై మాట్లాడారు. యోగాతో శారీరక, మానసిక ఉల్లాసం, శరీర దఢత్వం ఏర్పడు తుందన్నారు. యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమన్నారు. మాజీ జెడ్పిటిసి గొనె శ్రీనివాసరావు, ఎంపిటిసి ప్రకాష్ రావు, పంచాయతీ కార్యదర్శులు రాజు, నరేశ్, నాయకులు రాజునాయక్, లింగన్నపేట శ్రీదర్, రాజన్న పాల్గొన్నారు.

ఉపాధి కూలీల ఆధ్వర్యంలో

గణపురం : మండలంలోని చెల్పూర్ గ్రామంలోని అమృతసరోవర్ ప్రాంతంలో ఉపాధి హామీ కూలీలతో యోగా డే వేడుకలు నిర్వహించారు. డిఆర్డిఓ నరేష్ హాజరై మాట్లాడారు, యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు, ఎంపీడీఓ భాస్కర్ ఏపీవో రాజు, టిఏ శ్రవణ్, పంచాయతీ కార్యదర్శి హరిచంద్రారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, ఉపాధి హామీ కూలీలు, పాల్గొన్నారు

ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్‌కు ప్రశంసా పత్రం అందజేత



నవతెలంగాణ- జనగామ

ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ 108 అంబులెన్స్ లో ప్రీ హాస్పిటల్ కేర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను జనగామ డీఎంహెచ్ఓ తన కార్యాలయంలో అభినందించారు. ఆపదలో ఉన్న రకరకాల బాధితులను ఆస్పత్రికి తరలిస్తూ అంబులెన్సులో అత్యవసర సమయంలో కావాల్సిన మందులను అందజేస్తు ఆస్పత్రిలో చేర్పించి వారి ప్రాణాలను కాపాడటంలో రాష్ట్రస్థాయిలో 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ జనగామ నియోనేటల్ ఈఎంటీ శాగ రాంబాబు, రఘునాథపల్లి ఈఎంటీ కుసుమ మోహన్ ఉత్తమ ప్రతిభ కనబర్చారు. వారిని శుక్రవారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో డీఎంహెచ్ హరీష్‌రాజ్ అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ ప్రాజెక్ట్ మేనేజర్ నజీరుద్దీన్, జనగామ జిల్లా మేనేజర్ మంద శ్రీనివాస్, 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మెల్ కాన్వెంట్ స్కూల్‌లో ఘనంగా యోగా దినోత్సవం



నవతెలంగాణ-పాలకుర్తి

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ స్కూల్‌లో ఘనంగా యోగా దినోత్సవం జరుపు కున్నారు.విద్యార్థులు ప్రాణాయం, ఆసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లిజ్ బెత్ మాట్లాడుతూ యోగా మానవాళి మనుగడకు దోహదపడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి యోగాలో ప్రతిభను కనబరచాలని సూచించారు. దిన చర్యలో భాగంగా ప్రతిరోజు యోగా ఆసనాలు నిర్వహిం చాలని, యోగా చేసిన ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నిధులు కేటాయించాలి

ఎంపీటీసీ మారేపల్లి లలితశ్యాంకుమార్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించాలని రాజవరం ఎంపీటీసీ మారేపల్లి లలిత శ్యాం కుమార్ రెడ్డి కోరారు. శుక్రవారం ఎంపీ కడియం కావ్యను మర్యాద పూర్వకంగా కలిసి విన్నవించారు. కస్తూర్బా విద్యాలయంలో కనీస వసతులు లేకపోవడంతో విద్యార్థులతో పాటుగా ఉపాధ్యాయులు కూడా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ విషయమై ఎంపీ కడియం కావ్య స్పందిస్తూ తమ సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. త్వరలోనే సమస్యలు తలెత్తకుండా చూస్తామని అన్నారు. ఏయే అవసరాలు ఉన్నాయో క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగిన ఏర్పాట్లు చేస్తామని హామీనిచ్చినట్టు చెప్పారు. ఈకార్యక్రమంలో నాయకులు నల్ల ఎల్లయ్య , ఎడ్ల యాదగిరి, ఎడ్ల శ్రీనివాస్, నల్ల రాజయ్య, నల్ల లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-దేవరుప్పుల

జూన్ 5న విడుదలైన నీట్ పరీక్షలలో అవకతవకలు జారిగాయని, పేపర్ లీకేజీ ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలో అతి ప్రాముఖ్యమైన నీట్ పరీక్షల పైన కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు. పరీక్షలు నిర్వహించలేని ఎన్‌టిఏ సంస్థను తక్షణమే రద్దు చేయాలని అన్నారు. లేదంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

నవతెలంగాణ-బచ్చన్నపేట

కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట టౌన్ ప్రధాన కార్యదర్శి కర్రే నరేష్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్‌కు పూలమాలేసి నివాళులు అర్పించారు. టీపీసీసీ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ నిడికొండ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గిద్దల రమేష్, ఏఎంసీ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఆముదాల మల్లారెడ్డి, కిసాన్ సెల్ జిల్లా కోఆర్డినేటర్ జంగిరి నరేష్, బంగారం క్రాంతి బైరగోని కనకయ్య యాదవ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు కంటెం కరుణాకర్, టౌన్ యూత్ అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

'ఎస్ఓ'పై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్

నవతెలంగాణ-జఫర్‌గడ్

కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఎస్ఓ స్వప్న ఫోర్జరీ సంతకాలలు సృష్టించి అవకతవ కలకు పాల్పడ్డారని ఆరోపించారు. అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులకు తెలియకుండా వారి సంతకాలు ఫోర్జరీ చేసి బ్యాంకు నుంచి డబ్బులు దొంగతనంగా తీసుకున్నట్టు తెలిపారు.దీనిపై ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ధర్నా చేపడతామని హెచ్చరించారు. తక్ష ణమే ఎస్ఓను పదవి నుంచి తొలగించకపోతే పాఠ శాల ముందు ఆందోళన చేస్తామన్నారు. మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

శనివారం | జూన్ 22, 2024 | www.navatelangana.com

అంతర్జాతీయ వితంతువుల దినోత్సవంపై అవగాహన

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని వెలికట్ట గ్రామంలో బాలవికాస సేవ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 23న నిర్వహించే అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్ మేనేజర్ వై. రమ మాట్లాడుతూ సమాజంలో వితంతువుల పట్ల వివేక్షతలో రూపుమాపాలని, వితంతువులను గౌరవంగా చూసి అన్ని శుభకార్యాలకు ఆదరించాలన్నారు. వారికి బొట్టు,గాజులు, పూలు ధరించేలా తోటి మహిళతో సమానంగా చూడాలన్నారు. మూఢనమ్మకాలను తరిమికొట్టి వారికి అండగా ఉండాలన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. వితంతువుల పట్ల జరుగుతున్న వివక్షతను తరిమికొట్టాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసి మద్దెల రమ, జె .శైలజ, ఎం. శోభారాణి, ఎం. సరిత, బాలవికాస లీడర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-గార్ల:

పిఎసిఎస్ అధ్వర్యంలో స్దానిక సొసైటీ కార్యాలయంలో ఆన్ లైన్ సేవల కోసం ఏర్పాటు చేసిన కామన్ సర్వీసు సెంటర్ ను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంఘం సిఈఓ సింగం వెంకటేశ్వర్లు కోరారు.స్దానిక సొసైటీ కార్యాలయంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం కామన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించి మాట్లాడారు.సోసైటిలో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ లో ఆధార్, పాన్ కార్డు డౌన్ లోడ్, సిబిల్ స్కోర్, ఈ-శ్రమ్ కార్డు,అన్ని రకాల ఇన్సూరెన్స్ లు, పియం- కిసాన్ కొత్తవి, ఈకైవైసి,మొబైల్,టివి రీచార్జ్ లు,ఎరువులు,పురుగు మందులు, విత్తనాలు సర్వీస్ లు అందుబాటులో ఉన్నాయని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో సర్వీసు సెంటర్ కో-అర్డినేటర్ అనంత బాబురావు,ఆపరేటర్ రాజేష్ తదితరులు ఉన్నారు.



కేసముద్రం ఎంపిఓ పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

పెండింగ్ లో ఉన్న జీతాలు ఇవ్వాలని విన్నవించు కోవడానికి వెళ్లిన గ్రామపంచాయితీ యూనియన్ మండల అధ్యక్షుడు పై దుర్భాషలాడిన కేసముద్రం మండల పంచాయితీ అధికారి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. కేసముద్రం మండలంలోని పంచాయితీ కార్మికులు గత ఎనిమిది నెలలుగా వేతనం లేక ఆర్థికంగా పలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. కేసముద్రం గ్రామపంచాయితీకి వచ్చిన మండల పంచాయితీ అధికారి (ఎంపిఓ)కి వేతనాల రాక పడుతున్న ఇబ్బందుల గురించి తెలియపరచడానికి వెళ్లిన యూనియన్ నాయకుడు జాటోత్ మంగిలాల్ ని దుర్భాషలాడి కించపరచడం, బయటికి వెళ్ళగొట్టడం దారుణమైన చర్యలని వీటిపై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే కేసముద్రం ఎంపీఓపై చర్యలు తీసుకోవాలన్నారు. లేని యెడల ఈ రోజు కేసమద్రంలో ప్రారంభమైన ఉద్యమం జిల్లా వ్యాప్త ఉద్యమంగా మారుతుందని వారు హెచ్చరించారు.

కేసముద్రం రూరల్:

పెండింగ్ లో ఉన్న జీతాలు ఇవ్వాలని విన్నవించు కోవడానికి వెళ్లిన గ్రామపంచాయితీ యూనియన్ మండల అధ్యక్షుడు పై దుర్భాషలాడిన కేసముద్రం మండల పంచాయితీ అధికారి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. కేసముద్రం మండలంలోని పంచాయితీ కార్మికులు గత ఎనిమిది నెలలుగా వేతనం లేక ఆర్థికంగా పలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. కేసముద్రం గ్రామపంచాయితీకి వచ్చిన మండల పంచాయితీ అధికారి (ఎంపిఓ)కి వేతనాల రాక పడుతున్న ఇబ్బందుల గురించి తెలియపరచడానికి వెళ్లిన యూనియన్ నాయకుడు జాటోత్ మంగిలాల్ ని దుర్భాషలాడి కించపరచడం, బయటికి వెళ్ళగొట్టడం దారుణమైన చర్యలని వీటిపై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే కేసముద్రం ఎంపీఓపై చర్యలు తీసుకోవాలన్నారు. లేని యెడల కేసమద్రంలో ప్రారంభమైన ఉద్యమం జిల్లా వ్యాప్త ఉద్యమంగా మారుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కే సముద్రం స్టేషన్ గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

జయశంకర్ సార్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి: ఆర్డీవో



నవతెలంగాణ-తొర్రూరు:

ఆచార్య జయశంకర్ సార్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తొర్రూరు ఆర్డీవో నర్సింహారావు అన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు దేవరకొండ క్రిష్ణ ప్రసాద్, సిరికొండ విక్రమ్ కుమార్ ల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ కేంద్రంలో జయశంకర్ సార్ 13వ వర్ధంతి సందర్భంగా పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వినోద్ కుమార్, సీఐ సంజీవ్, ఎస్సై జగదీష్, మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, జెడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ రాము, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు దేవరకొండ శ్రీనివాస్, తంగళ్ళపల్లి సోమసత్తయ్య చారి, రాగి శ్రీనివాస్, కాసోజు శ్రీనివాస్, కుషాల్, నాయకులు శేఖర్, సంతోష్, ప్రవీణ్ యాదవ్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి:

ఆచార్య జయశంకర్సార్ ఆశయ సాధనకు కషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద జయశంకర్ సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు పప్పుల వెంకన్న ప్రధాన కార్యదర్శి మహంకాళి సలీం, గోపం దాస్ కష్ణ, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, చిన్నాలకట్టయ్య, తమ్మడపల్లి కుమార్, పింగిలిశ్రీనివాస్, గుజ్జునూరి బాబురావు,బేతమల్ల చంద్రయ్య, మాలోత్ మంగ్య నాయక్, గండు నాగన్న, మలిశెట్టి శ్యామ్, ప్రభాకర్ రెడ్డి, రాములు, దర్గయ్య, వెంకన్న, పొన్నం కవిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర:

తెలంగాణ రాష్ట్ర సాధనకోసం పోరాడిన మహనీయుడు జయశంకర్ సార్ అని ఎంపీపీ ఎర్ర సబిత వెంకన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. జయశంకర్ వర్ధంతి వేడుకలను శుక్రవారం మండలంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు, ఓరిగంటి సతీష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ పన్నీరు వేణు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, అనపురం శ్రీనివాస్, అనపురం వినోద్, రాంబాబు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు:

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో జయశంకర్ సార్ 13వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ గా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సిద్ధాంత కర్తగా ప్రజల్లో చెరగని ముద్ర వేసిన మహోన్నతుడు కొత్తపల్లి జయశంకర్ సార్ అన్నారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై జయశంకర్ సార్ కు ఉన్న పరిజ్ఞానం ఎంతో మందికి స్ఫూర్తిని ఇచ్చిందన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను గల్లీ నుంచి ఢిల్లీ దాకా వ్యాప్తి చేయడంలో వారి పాత్ర మరవలేనిదన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త జయశంకర్ సార్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య,అనుమాండ్ల నరేందర్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, నరేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, వెంకన్న యాదవ్, ముద్దసాని సురేష్,శీలం హరిత, నడిగడ్డ మధు, రమేష్ల పాల్గొన్నారు.

విప్లవ కార్మిక యూనియన్ ను బలోపేతం చేయాలి

నవతెలంగాణ-బయ్యారం:



40 ఏళ్ల క్రితం పెంకు కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు, వేతనాలు సాధించేందుకు ముఖ్తార్ పాష ఆంధ్రప్రదేశ్ టైల్స్ వర్కర్స్ యూనియన్ ను ఐఎఫ్టియుకు అనుబంధంగా ఏర్పాటు చేశాడని, ఈ యూనియన్ కార్మిక వర్గ పక్షపాతిగా పనిచేయాలని భావించాడని అలాంటి సంఘంలో పాషన్న పేరు చెప్పుకొని స్వలాభం కోసం కార్మికులకు ద్రోహం చేసేలా మారిన రాంసింగ్ యెడల మెలుకువగా ఉండాలని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ టైల్స్ వర్కర్స్ జాతీయ అధ్యక్షులు మరికుర్తి ఏసు కార్మికులకు సూచించారు. పాషన్న ఆశయాలకు అనుగుణంగా యూనియన్ ను నడిపించాలని ఆయన అన్నారు. తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్ టియు) రాష్ట్ర కమిటీ సమావేశం శుక్రవారం మండల కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి యూనియన్ అధ్యక్షులు జే.సీతారామయ్య అధ్యక్షత వహించగా ఏసు మాట్లాడుతూ..ముఖ్తార్ పాష కార్మికుల కోసం యూనియన్ పెట్టడమే కాకుండా అనేక కష్టాలను ఇబ్బందులను ఎదుర్కొన్నాడని వివరించారు. పాషను హత్య చేయాలని అనేక దాడులు జరిగిన యూనియన్ స్థాపకుడైన ఏపూరి వీరభద్రం పై బాంబులు వేసిన అక్రమ కేసులు జైలు జీవితాలను వారు అనుభవించారని తెలియజేశారు. కార్మికుల వేతనాలకు 2023 లో 10% చేయాలని యూనియన్ రాష్ట్ర కమిటీ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ టైల్స్ వర్కర్స్ జాతీయ కమిటీ, ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ నిర్ణయాలు చేసినప్పటికీ యూనియన్ లో రాంసింగ్ కార్మిక ద్రోహిగా మారి యజమానులతో కుమ్మక్కై తక్కువ ఒప్పందం జరిగేలా చేశారని, అలాంటి కార్మిక ద్రోహులు ఎంతటి వారైనా కార్మికులు వెలివేయాలని ఆయన అన్నారు. విప్లవ కార్మిక సంఘంలో యాజమాన్య ఏజెంట్లకు స్థానం లేదని కార్మికుల గుర్తించాలని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఏపూరి వీరభద్రం, జిల్లా కార్యదర్శి శ్రీధర్, బాలమల్లు, రాజు, పాష, రవీందర్, సోమిరెడ్డి, లింగయ్య, బజారి, నాగేశ్వరరావు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్షల ఆక్రమాలపై సుప్రీం కోర్టు

జడ్జి తో విచారణ జరిపించాలి

నవతెలంగాణ-గార్ల:

నీట్ పరీక్షలలో జరిగిన అక్రమాలపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ మండల నాయకులు తాళ్లపల్లి కష్ణ గౌడ్ డిమాండ్ చేశారు.నీట్ పరీక్షలలో జరిగిన అక్రమాలను నిరసిస్తూ కాంగ్రెస్ జాతీయ కమిటీ పిలుపు మేరకు స్దానిక నెహ్రూ సెంటర్ లో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు సక్రమంగా నిర్వహించడంలో విఫలమైన బిజెపి ప్రభుత్వం ఎన్నో ఏండ్లు గా లక్షల రూపాయలు వెచ్చించి చదువుకుంటున్న విద్యార్థుల జీవితాలతో కేంద్రం లో బిజెపి ప్రభుత్వం అడుకుంటుందని ఆవేదన వెలిబుచ్చారు.నీట్ పరీక్షలలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.నీట్ పరీక్షల లో జరిగిన అక్రమాలను నాశనం భాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో నాయకులు భూక్య నాగేశ్వరరావు, షంషాద్ బేగం, గంగా,ఎస్ కె.యాకూబ్ పాషా,భూక్య రాంసింగ్, బాబులాల్ ,బి.నరసింహరావు, వెంకటేశ్వర్లు, వెంకన్న, పథ్వీబాబు, రామకష్ణ తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ- చింతాలపల్లి

గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం వెంటనే వేతనాలు చెల్లించాలని మండల కేంద్రానికి చెందిన సామాజిక విద్యావేత్త సేను రాజేష్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను కలిసి ఎండ తీవ్రతహలో కూడా పనిచేస్తున్న వారికి చల్లటి పానీయాలను అందజేసి వారి సాధక బాధకాలను తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది నెలల నుండి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు గత ప్రభుత్వ నుండి వేతనాలు రావడం లేదని తక్షణ స్పందించి ప్రభుత్వం కార్మికులకు వేతనాలను అందజేయాలని సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేడుకుంటున్నట్లు తెలిపారు. పది నెలలుగా జీతాలు లేక నిత్యవసర సరుకులు,పిల్లల చదువుల కోసం నానా ఇబ్బందులు పడుతున్నారని వారి కష్టాలను గుర్తించి తక్షణమే వేతనాలు విడుదల చేయాలని కోరారు.

7

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హనుమకొండ

శనివారం | జూన్ 22, 2024 | www.navatelangana.com

గృహజ్యోతిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

మండల విద్యుత్ ఏఈ రాంశెట్టి మౌనిక

నవతెలంగాణ-హసన్‌పర్తి

గృహజ్యోతి పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యుత్ ఏఈ రాంశెట్టి మౌనిక తెలిపారు. ఈ సందర్భంగా గృహ విద్యుత్ వినియోగదారులకు పలు సూచనలు చేశారు. విద్యుత్ చౌర్యం నేరమని అందుకు అక్రమ విద్యుత్ వాడుకునే వినియోగదారులకు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్క గృహస్తుడు విధిగా విద్యుత్ మీటరు పొంది విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించాలన్నారు. 200 యూనిట్ల వరకు ప్రభుత్వం విద్యుత్ వినియోగం ఉచితమని ప్రకటించిందన్నారు. ప్రతి ఒక్కరు గృహ జ్యోతి పథకంలో భాగంగా జీరో కరెంట్ బిల్లు కోసం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గ్రామాలు నయీంనగర్ మూడు చింతల్ సబ్ డివిజన్ మున్సిపాలిటీ కార్యాలయంలో, మండల పరిధిలోని గ్రామాలు మండల పరిషత్ కార్యాలయంలో గృహజ్యోతి సంబంధిత పత్రాలను సమర్పించాలని కోరారు. ప్రతి వినియోగదారుడు విద్యుత్ బిల్లుతో పాటు ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, గ్యాస్ కనెక్షన్ జిరాక్స్‌తో పాటు ప్రజాపాలనలో అధికారులు ఇచ్చిన అప్లికేషన్ రసీదు, వినియోగదారుడి సెల్‌ఫోన్ నె ంబర్‌ను జత చేసి సమర్పించి నమోదు చేసుకోవాలన్నారు.

గుడుంబా స్థావరాలపై అధికారుల దాడులు

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం గుడుంబా స్థావరాలపై దాడులు చేసి గుడంబాను ధ్వంసం చేసి ఐదు గురిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ సుధీర్ కుమార్. ఎస్సై మచ్చ సాంబమూర్తి. తెలిపారు. వివరాల ప్రకారం ఎక్సైజ్ శాఖ అధికారులు పోలీసులు కలిసి బసవరాజు పల్లి. గొల్లపల్లి. గ్రామాల్లో గుడుంబా స్థావరాల పై దాడి చేసి 20 లీటర్ల గుడుంబా సీజ్ చేసినట్లు తెలిపారు. 600 లీటర్ల బెల్లం పానకం పారబోసినట్లు తెలిపారు. ఐదుగురు వ్యక్తులపై3 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై పి.లింగా గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

మల్హార్‌రావు : మండలంలోని గాదంపల్లి, దుబ్బపేట గ్రామాల్లో విస్తతంగా గుడుంబా తయారీ, అమ్మకాలు జోరుగా సాగుతున్నాయనే సమాచారం మేరకు శుక్రవారం కొయ్యూర్ పోలీస్,కాటారం ఎక్సైజ్ శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గుడుంబా తయారీకి వినియోగిస్తున్న పరికరాలను,తయారీ దారులను అదుపులోకి తీసుకొని నాటుసారాయి పానకం ధ్వంసం చేసినట్లుగా కొయ్యూర్ ఎస్ఐ నరేశ్ తెలిపారు.ఈ సంద ఎస్ఐ మాట్లాడారు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, చట్టవ్యతిరేకమైన గుడుంబా,గుట్కా అక్రమంగా అమ్మకాలు జరిపిన, తయారు చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

చిట్యాల : నిశిదిత గుడుంబా తయారు చేస్తున్న స్థావరాలపై ఎక్సైజ్ పోలీస్ శాఖ సంయుక్తంగా దాడులు జరిపి గుడుంబా పట్టుకున్నట్లు ఎస్సై జి శ్రవణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పాసిగడ్డ తండా గ్రామంలో గుడుంబా స్థావరాలు ఉన్నాయనే సమాచారం మేరకు చిట్యాల పోలీస్ ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా గుడుంబా స్థావరాలపై దాడి చేయగా 25 లీటర్ల గుడుంబా 150 లీటర్ల బెల్లం పానకం పట్టుకున్నట్లు తెలిపారు. తయారు చేస్తున్న వారు గ్రామానికి చెందిన జరూపుల రమేష్, లావుడ్య సునీత, లావుడ్య రాములు, లావణ్య సరోజన, వీరిపై కేసులునమోదు చేసి ఎక్సైజ్ శాఖ అధికారులకు అప్పజెప్పినట్లు తెలిపారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ యాకయ్య, కానిస్టేబుల్స్ నవీన్, అస్లాం లింగన్న, ప్రశాంత్, లలిత, శ్రావణి, విష్ణు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-చిట్యాల



64 క్వింటాల 20 కిలోల పిడిఎస్ బియ్యాన్ని నిలువ ఉంచిన వారిపై కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. శుక్రవారం మండలంలోని జూకల్ గ్రామంలో సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సమాచారం మేరకు దాడులు జరిపి నిలువచేసిన పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. జూకల్ గ్రామానికి చెందిన కొమ్ము రవి ఇంట్లో 13,50 కిలోలు మొలుగూరి రాజు 50.70 కిలోలు నిల్వ ఉంచిన 64 క్వింటాళ్ల 20 కిలోలు పిడిఎస్ బియ్యం సీజ్ చేసి 6ఎ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిలువ చేసి అమ్మితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఏసిపి రిటైర్ ప్రభాకర్, లక్ష్మారెడ్డి, ఎస్సై జంగయ్య,ఎస్సై కష్ణ, డిసిఎస్ఓ నర్సింగరావు, డీఎం ఎస్.రాఘవేందర్ చిట్యాల ఆర్ఐ బి రాజు పాల్గొన్నారు.

బీరసాగర్‌లో పాఠశాల భవనాన్ని నిర్మించాలి

ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు

నవతెలంగాణ-మహాదేవపూర్



బీరసాగర్‌లో పాఠశాల నూతన భవనాన్ని నిర్మించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు అన్నారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి బీరసాగర్‌లోని ప్రాథమిక పాఠశాల కొన్నేళ్లుగా శిథిలావస్థలో ఉందని వర్షాలతో భవనం కూలిపోయి విద్యార్థులు ఇబ్బందులు పడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు తరుణ్ ఈశ్వర్ పాల్గొన్నారు.

యోగా సాధనతోనే మానవ మనుగడ సాధ్యం

నవతెలంగాణ-హసన్‌పర్తి



ప్రస్తుతం సమాజంలో యోగా సాధనతోనే మానవ మనుగడ సాధ్యమని డీఎంహెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో అంతర్జాతీయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు, వైద్య సిబ్బందితో నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరి దిన చర్య యోగాతో ప్రారంభం కావాలన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో యోగా ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజల్లో యోగా ప్రాముఖ్యతను వివరించడంలో ఆరోగ్య సిబ్బంది ముఖ్య పాత్ర పోషించాలన్నారు. యోగాతో మానసిక ఒత్తిడి తగ్గి ఊపిరితిత్తుల పని తీరు, రక్త ప్రసరణ మెరుగుపడుతుందన్నారు. సుఖ ప్రసవం కోసం గర్భిణీ స్త్రీలకు అనువైన ఆసనాలు, ఎక్సర్ సైజ్‌ల గురించి కూడా ఏఎన్ఎంలకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం "నా కోసం, సమాజం కోసం యోగా" అనే థీమ్‌తో ముందుకు రావడం జరిగిందన్నారు. అయూష్ యోగా శిక్షకులు రాజేందర్ యోగా ప్రాముఖ్యతను వివరించి హాజరైన వారికి ద్యానం, వివిధ రకముల ఆసనాలు, ప్రాణాయమంల పై శిక్షణ అందించారు.

ఈ కార్యక్రమలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎండి.యాకూబ్ పాషా, హసన్ పర్తి వైద్యాధికారి ప్రభుదాస్, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడ్డి, ఎన్‌హెచ్ఎం డీపీఓ శ్రీనివాస్, అప్తల్మిక్ అధికారి మల్లారెడ్డి, హెచ్ఈఓ ఏ.రమేశ్, సూపర్ వైసర్ లచ్చు, హెల్త్ అసిస్టెంట్లు కందుకూరి సంతోష్, మోసిన్, ఇంద్రారెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్బిట్‌లో ఘనంగా ...



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్లాపూర్ ఆర్బిట్ ఈ-టెక్నో స్కూల్‌లో యోగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెట్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ యోగా వేడుకల్లో విద్యార్థులు ప్రత్యేక యోగాసనాలు వేశారన్నారు. యోగ అనేది ఒక వ్యక్తిని శారీరకంగా, మానసికంగా సానుకూలంగా ప్రభావితం చేసే అసంఖ్యాక ప్రయోజనాలను కలిగి ఉందన్నారు. పాఠశాల డైరెక్టర్ చిట్టిరెడ్డి హారికారెడ్డి మాట్లాడుతూ యోగ చేయడం ద్వారా మనసును, శరీరం, ఆత్మ మధ్య సమన్వయాన్ని ఆదర్శవంతం చేయడంపై దష్టి పెడుతుందన్నారు. అందుకే మా పాఠశాలలో ప్రతిరోజు విద్యార్థులు యోగా, మెడిటేషన్ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యమని 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ ఆకుతోట రాంబాబు అధ్యక్షతన యోగాదినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గూడూరి లక్ష్మణ్, యోగా ఇన్‌స్ట్రక్టర్ మేకల హరిశంకర్, భాజపా యువమోర్చ డివిజన్ అధ్యక్షుడు కుంభార్కర్ సాయి కిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

నవతెలంగాణ-గణపురం

ఈనెల 23 నుండి జిల్లా స్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలు గణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు కోచ్ కెప్టెన్ మామిడి శెట్టి రవీందర్ తెలిపారు. యంగ్‌స్టార్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడలో పాల్గొనే క్రీడాకారులు సకాలంలో వచ్చి టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలన్నారు.

ఈ టోర్నమెంట్ పూర్తి బాధ్యత నిర్వాహకులదే అన్నారు. ఈ టోర్నమెంట్ దాతల సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-మల్హార్ రావు

తెలంగాణ ఉద్యమ కారులకు అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మానిఫేస్టో కమిటీ చైర్మన్, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులు వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమ కారులు శుక్రవారం మండల కేంద్రమైన తాడిచర్ల లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చింతలపల్లి మలహల్‌రావుకు వినతిని అందజేసి తమ డిమాండ్లను పరిష్కరించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షు బోయిని రాజయ్య యాదవ్, మండల అధ్యక్షుడు ముడితనపెల్లి ప్రభాకర్, మహిళా అధ్యక్షురాలు బండారి యశోద, ప్రదాన కార్యదర్శి బూడిద సతీష్, ఉపాధ్యక్షులు చొప్పరి రాజు, ఉద్యమ కారులు జునగరి పద్మ, కోండ్ర సారయ్య, షేక్ చాంద్ పాషా, కోట నవీన్, బండారి శంకరయ్య ఆకుల సదానందం, ఆకుల రాజేశం గుంటుకు వసంత తదితరులు పాల్గొన్నారు.



కుట్టు శిక్షణ కేంద్రాన్ని వినియోగించుకోవాలి

- ఎంపిపి మలహల్ రావు

నవతెలంగాణ-మల్హార్‌రావు



మహిళ స్వశక్తి కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మహిళలకు వినియోగించుకుంటూ ఉపాధి పొందాలని మండల ఎంపిపి చింతలపల్లి మలహల్‌రావు సూచించారు. శుక్రవారం మండల ఎంపిడిఓ శ్యాం సుందర్‌తో కలిసి మండలంలోని మల్లారం గ్రామంలో శ్రీదుర్గ మహిళ స్వ శక్తి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి ఎంపిపి మాట్లాడారు. మహిళ సంక్షేమమే ద్యేయంగా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందన్నారు. ఇప్పటికే మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు, కుట్టు మిషన్ కేంద్రాలు, త్వరలో రూ.2,500 మహాలక్ష్మి పథకాన్ని కూడా ప్రారంభం చేయనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొనె శ్రీనివాసరావు, ఎంపిటిసి ప్రకాష్ రావు,మాజీ వార్డు సభ్యుడు లింగన్న పేట శ్రీదర్,ఎపిఎం కమల,పంచాయతీ కార్యదర్శి రాజు, ప్రధానోపాధ్యాయుడు నర్సింగరావు,సిసి రతన్ సింగ్,వివోలు అంజలి,శ్రీదేవి,స్వశక్తి గరీపు మహిళలు పాల్గొన్నారు.

తాడిచర్లలో జయశంకర్‌సార్ వర్ధంతి

నవతెలంగాణ-మల్లర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ జాతిపిత, సిద్ధాంత కర్త,ప్రొపెసర్ జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి,ఆయన చిత్రపటానికి పూలమాలవేసి అధ్యాపకులు, విద్యార్థులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్, అధ్యాపకులు వెంకట్ రెడ్డి, కరుణాకర్, నరేష్, రమేష్ ,భరత్ రెడ్డి, రవి, జైపాల్, ఉమామహేశ్వరి, కార్యాలయ సిబ్బంది రవి, షబ్బీర్, విద్యార్థులు పాల్గొన్నారు.